



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 28, సెప్టెంబర్ 2025 16 పేజీలు


స్థానిక ఎన్నికల ప్రక్రియ ఆద్యంతం ఆసక్తికరం




# గమ్మత్తు రిజర్వేషన్లు

ఖమ్మం జడ్పి పీఠంపై ఎస్టి .. ఆ నాల్గు మండలాలకే అవకాశం గిరిజనులు అధికంగా ఉన్న కొత్తగూడెం ఓసికి
అన్నివర్గాల్లోనూ అసంతృప్తి.. మరో పక్క బిసి రిజర్వేషన్ అలజడి ఎలక్షన్‌పై సందేహాలు : హైకోర్టు పర్యవసానాలు

ప్రభాతవార్త ప్రతినిధి. భద్రాద్రికొత్తగూడెం ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలైనట్లే అనిపిస్తున్నా., ఆగుతుందో ముందుకు కదులుతుందో తెలియని సంకట స్థితి ఇటు ప్రజల్ని, రాజకీయ పార్టీల్నీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ది. దాదాపు ఏడాది కాలానికి పైగా జిల్లాపరిషత్, మండలపరిషత్, అలానే గ్రామ పంచాయతీలకు పాలకమండళ్లు లేక స్థానిక పాలన మూలనపడ్డ సంగతిని మళ్ళీ చెప్పక్కర్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రభుత్వం చాలారోజులుగా ఊరిస్తున్నదీ తెలిసిందే. సరే.,ఏదో ఇప్పుడైనా ఎన్నికలకు సర్కార్ తెరలేపడంతో అంతా ఎలక్షన్ మూడ్‌లోకి వచ్చేశారు. జడ్‌పిటిసి, ఎంపిటిసి, అలానే జిల్లాపరిషత్, మండల పరిషత్ పదవుల రిజర్వేషన్లనూ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ప్రకటించేసింది.

2లో



# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

## సగం సీట్లు మహిళలకు కేటాయింపు
## రిజర్వేషన్లతో ఆశవాహుల్లో ఆందోళన

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్లు ఖరారు చేశారు సగం సీట్లు సీట్లు మహిళలకు కేటాయించబడటంతో ఆశవాహుల్లో ఆందోళ న వ్యక్తం అవుతుంది శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అధికారికంగా ప్రకటిం చారు. ఇప్పటి వరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసి తమ అధిపత్యా న్ని నిలుపుకోవాలని చూసిన నేతల కు రిజర్వేషన్ల వల్ల దక్కకుండా పోయాయి. గత కొన్నెళ్లుగా ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో పోటీ చేసి గెలుపొందా లని ఓటర్లను మచ్చుగా చేసుకు నేందుకు పలు రూపాల్లో ఖర్చు చేస్తూ వచ్చారు.

2లో

# సందడి షురూ..

జడ్పిటిసి ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు

రెండు స్థానాలు మినహా అన్ని ఎంపీపీలు ఎస్టిలకే కేటాయింపు

పార్టీ కార్యాలయాల్లో ఆశావాహుల సందడి

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ శనివారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. చాలా కాలంగా స్తబ్దంగా ఉన్న రాజకీయ పార్టీలు ఆశావాహుల హడావిడితో ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక సమరానికి రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశవహుల్లో సందడి నెలకొంది.



2లో



2లో

బౌద్ధ క్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ఖరారు రూ. 50 లక్షల నిధుల కేటాయింపు.. సైట్ మ్యూజియం ఏర్పాటు పై ఆదేశాలు

# బౌద్ధ క్షేత్ర అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం : కలెక్టర్ అనుదీప్

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్27: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యాచరణను నెల రోజులలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టర్ ఛాంబర్లో పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావుతో శనివారం సమావేశమైన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ బౌద్ధ క్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేసి వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.




# గమ్మత్తు రిజర్వేషన్లు

స్థానిక ఎన్నికల ప్రక్రియ ఆద్యంతం ఆసక్తికరం

ఖమ్మం జడ్‌పి పీఠంపై ఎస్‌టి

ఆ నాల్గు మండలాలకే అవకాశం

గిరిజనులు అధికంగా ఉన్న కొత్తగూడెం ఓసికి

అన్నివర్గాల్లోనూ అసంతృప్తి

మరో పక్క బిసి రిజర్వేషన్ అలజడి

ఎలక్షన్‌పై సందేహాలు : హైకోర్టు పర్యవసానాలు

ప్రభాతవార్త ప్రతినిధి. భద్రాద్రికొత్తగూడెం

ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలైనట్లే అనిపిస్తున్నా., ఆగుతుందో ముందుకు కదులుతుందో తెలియని సంకట స్థితి ఇటు ప్రజల్ని, రాజకీయ పార్టీల్నీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. దాదాపు ఏడాది కాలానికి పైగా జిల్లాపరిషత్, మండలపరిషత్, అలానే గ్రామ పంచాయతీలకు పాలకమండళ్లు లేక స్థానిక పాలన మూలనపడ్డ సంగతిని మళ్ళీ చెప్పక్కర్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రభుత్వం చాలారోజులుగా ఊరిస్తున్నదీ తెలిసిందే. సరే.,ఏదో ఇప్పుడైనా ఎన్నికలకు సర్కార్ తెరలేపడంతో అంతా ఎలక్షన్ మూడ్‌లోకి వచ్చేశారు. జడ్‌పిటిసి, ఎంపిటిసి, అలానే జిల్లాపరిషత్, మండల పరిషత్ పదవుల రిజర్వేషన్లనూ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ప్రకటించేసింది.

### ఖమ్మం జడ్‌పి పీఠం ఎస్‌టికే

అనూహ్యంగా ఖమ్మం జిల్లా పరిషత్ పదవి ఎస్‌టికి రిజర్వ్ కావడంతో చాలామంది ఆశలపై నీళ్ళు కుమ్మరించినట్లయింది. ఈ జిల్లా మొదటినుంచీ గిరిజనేతర ఆధిపత్యమున్నదే. కాగా ఇందులో ఉన్న మొత్తం 20 మండలాల జడ్‌పిటిసి ల వివరాలు పరిశీలిస్తే ఎస్‌టి మహిళ 2, ఎస్‌టి జనరల్ 2, ఎస్‌సి మహిళ 2, ఎస్‌సి జనరల్ 2, బిసి మహిళ 4, బిసి జనరల్ 4, యుఆర్ మహిళ 2, యుఆర్ 2, లుగా మొత్తం 20 స్థానాలకు రిజర్వేషన్ ఖరారైంది. విచిత్రమేమంటే ఇందులో ఆ ఇద్దరు మహిళలు, ఇద్దరు జనరల్ జడ్‌పిటిసి అబ్యర్థుల్లోంచి జడ్‌పి ఛైర్మెన్ పదవి దక్కుతుంది. ఎస్‌టి జడ్‌పిటిసిలు రఘునాథపాలెం, ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి మండలాల నుంచే వస్తారు కాబట్టి ఈ మండలాలకే జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానం దక్కబోతున్నది. ఇకపోతే మండల ప్రజా పరిషత్ రిజర్వేషన్లను గమనించినట్లయితే, ఎస్‌టి మహిళ 2, ఎస్‌టి జనరల్ 3, ఎస్‌సి మహిళ 1, ఎస్‌సి జనరల్ 3, బిసి మహిళ 4, బిసి జనరల్ 4, యుఆర్‌డబ్ల్యు 1, యుఆర్ 2 గా మొత్తం 20 మండలాలకు రిజర్వ్ చేశారు.

### కొత్తగూడెం స్థానం జనరల్ క్యాటగిరికి

ఈ జిల్లాలో ఉన్న మొత్తం 5 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 4 సిగ్మెంట్లు గిరిజనులకు రిజర్వ్ అయినవే. ఒక్క కొత్తగూడెం మాత్రమే జనరల్ క్యాటగిరిలో ఉంది. అలాంటిది భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ స్థానాన్ని ఓసి లకు రిజర్వ్ చేయడం ఆశ్చర్యకరమే. దీనిమీదనే గిరిజన సంఘాలు అప్పుడే పెదవి విరుస్తున్నాయి. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని, అసలు ఏ ప్రాతిపదికన వీటిని తీశారో ప్రకటించాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడి జడ్‌పిటిసి రిజర్వేషన్లు ఇలా ఖరారు చేశారు. ఎస్‌టి మహిళ 5, ఎస్‌టి మహిళ లేదా పురుషుడు 5, ఎస్‌సి మహిళ లేదా పురుషుడు 1, బిసి మహిళ 3, బిసి మహిళ లేదా పురుషుడు 4, యుఆర్ మహిళ 2, యుఆర్ మహిళ లేదా పురుషుడు 2 మొత్తం 22 స్థానాలను ఇలా రిజర్వ్ చేశారు. ఐతే పై దానికి విరుద్ధంగా మండలపరిషత్ రిజర్వేషన్లు తీశారు. గిరిజనులకు పెద్దపీట వేశారు. ఎస్‌టి మహిళ 10, ఎస్‌టి మహిళ లేదా పురుషుడు 10, బిసి మహిళ లేదా పురుషుడు 1, యుఆర్ మహిళ లేదా పురుషుడు 1 గా ఖరారు చేశారు. ఇందులో బిసి లకు కేవలం ఒకే ఒక సీటుని రిజర్వ్ చేయడం గమనార్హం. నాన్‌షెడ్యూల్డ్ మండలాలుగా ఉన్న అశ్వారావుపేట, అశ్వాపురం లు కూడా ఒకటి ఎస్‌టి మహిళ, మరొకటి ఎస్‌టి మహిళ లేదా పురుషుడు, అలానే బిసి, దమ్మపేట యుఆర్ మహిళ లేదా పురుషుడుగా ఇవ్వడం విశేషం.

### అనుమానాలు రేకెత్తిస్తున్న హైకోర్టు పర్యవసానాలు

ఇదిలా ఉండగా బిసిలకు 42శాతం రిజర్వ్ చేస్తూ శుక్రవారం నాడు జారీ చేసిన జిఓ నెంబర్: 9 పై న్యాయ పోరాటం మొదలైన క్రమంలో అసలు ఎన్నికలు జరుగుతాయో లేదో అనుమానంగానే ఉన్నది. శనివారం నాడు పిటిషనర్‌కి అడ్వకేట్ జనరల్ కు మధ్యన వాదోపవాదాలు నడిచాయి. దీనిపై తీర్పు వెలువడేదాకా ఎన్నికల ప్రక్రియని ప్రకటించకుండా ఆపుతారా అని ధర్మాసనం ఎజి ని ప్రశ్నించడం, అందుకాయన ప్రభుత్వంతో సంప్రదించాలని చెప్పడం, పది నిముషాల సమయాన్ని న్యాయస్థానం ఆయనకు ఇవ్వడం, ఆ తదుపరి సర్కార్ వైపునుంచి ఎవరూ తనకు ఇప్పటికిప్పుడు అందుబాటులోకి రావడం లేదని ఎజి బదులివ్వడం, ఈ విధంగా కోర్టు ప్రొసీజర్ సాగింది. చివరికి స్టే వస్తుందా, లేదా అనేది ఇప్పుడే చెప్పలేము. ఒకవేళ బిసి రిజర్వేషన్లమీద కనుక ఏదేని ఆర్డర్ జారీ అయితే మాత్రం పరిస్థితి ఎలా ఉంటుందో మరి.

## చట్టానికే సవాల్ మారిన... ముక్క.. చుక్క..

అక్టోబర్2న ఏం చేద్దాం.. సర్వత్ర ఇదే చర్చ.. పోలీసులు కనికరిస్తారా..? రూల్ అమలు చేస్తారా..?

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల జీవన సంస్కృతి విధానంలో పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు తెలంగాణలో ఎన్నో వైవిధ్యమైన సంస్కృతి విధానాలు ఉంటాయి. అందులో రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలో సద్దుల బతుకమ్మ, ఆ మరునాడు (అర్రెం తెల్లవారు) వచ్చే దసరా పండుగ అంటే సబ్బండ వర్గాలలో ఇంటిల్లిపాది ఎక్కడెక్కడో ఉన్నవారు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు పోయినవారు ఆ రెండు రోజులు ఉమ్మడి కుటుంబాలు కలిసేందుకు అన్నతమ్ముళ్లు, అక్కచెల్లెళ్లు, కూతుళ్లు, అల్లులు, బావలు, తోబుట్టువులు, కుటుంబంలోని అందరూ సరదగా, సంతోషంగా ఒకచోట జరుపుకునే దసరా పండుగ. తెలంగాణ ప్రాంతంలో అల్లాటప్ప పండుగ కాదు సుమా..! ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో కోళ్ళు, గొర్రులు, మేకలు కోసుకుని, దసరా పర్వదినాన్ని అత్యధిక శాతం కులాల వారు పండుగను ధూందాంగా జరుపుకుంటారు. దీనికి తోడు కల్లు, బీరు, బ్రాండి, విస్కీ, మద్యం తోడవడంతో దసరా పండుగ దశదిశలా దద్దరిల్లిపోతుంది. ఇక్కడ ఈ సారి అది జరగకుండా చట్టానికే సవాల్‌గా ఆక్టోబర్ 2వ తేదిన విజయదశమి (దసరా) శాస్త్రపరంగా పర్వదినం రావడం, దీనికి తోడుగా భారత జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం ఆక్టోబర్ 2వ తేది గురువారం కావడంతో.. ఇక్కడ చట్టానికి ముక్క, చుక్క సవాల్‌గా మారింది.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

సగం సీట్లు మహిళలకు కేటాయింపు

రిజర్వేషన్లతో ఆశవాహుల్లో ఆందోళన

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్లు ఖరారు చేశారు సగం సీట్లు సీట్లు మహిళలకు కేటాయించబడటంతో ఆశవాహుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అధికారికంగా ప్రకటించారు ఇప్పటివరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసి తమ అధిపత్యాన్ని నిలుపుకోవాలని చూసిన నేతలకు రిజర్వేషన్ల వల్ల దక్కకుండా పోయాయి గత కొన్ని నీళ్లు గా ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో పోటీ చేసి గెలుపొందాలని ఓటర్లను మచ్చగా చేసుకునేందుకు పలు రూపాల్లో ఖర్చు చేస్తూ వచ్చారు ఎలాగైనా ఎన్నికల్లో పోటీ చేయాలని గెలుపొందాలని తద్వారా స్థానిక సంస్థల్లో తమ పెత్తనాన్ని కొనసాగించాలని భావించిన నేతలకు రిజర్వేషన్లు ఇబ్బందిగా మారాయని భావించవచ్చు. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విడుదల చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేయడంతో, దాని ప్రకారమే కొత్త రిజర్వేషన్లను అమలు చేశారు. ఇక అన్ని స్థానాల్లో 50 శాతం మహిళలకు అవకాశం కల్పించారు. ఖమ్మం జిల్లాలో 20 మండలాలుండగా, ఎంపీపీ పదవుల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు నాలుగు, బీసీలకు 8, అన్ రిజర్వుడ్ కేటగిరీలో మూడు మండలాలున్నాయి. ఇక జడ్పీటీసీ స్థానాల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 3, బీసీలకు 8, అన్ రిజర్వుడ్ కేటగిరీలో నాలుగు మండలాలున్నాయి. ఇక ఎంపీపీ స్థానాల్లో 9 మహిళలకు కేటాయించగా, జడ్పీటీసీ స్థానాల్లో 10 మహిళలకు రిజర్వు చేశారు.

| మండలం | ఎంపీపీ | జడ్పీటీసీ |
|---|---|---|
| సత్తుపల్లి | ఎస్టీ | ఎస్టీ మహిళ |
| కొణిజర్ల | ఎస్టీ మహిళ | ఎసీ |
| పెనుబల్లి | ఎస్టీ | బీసీ మహిళ |
| ముదిగొండ | ఎస్సీ | ఎస్సీ |
| తల్లాడ | ఎస్సీ మహిళ | ఎస్సీ మహిళ |
| చింతకాని | ఎస్సీ | జనరల్ |
| తిరుమలాయపాలెం | ఎస్సీ మహిళ | ఎస్టీ మహిళ |
| బోనకల్ | బీసీ | బీసీ మహిళ |
| ఖమ్మం రూరల్ | బీసీ | బీసీ మహిళ |
| వైరా | బీసీ | బీసీ |
| నేలకొండపల్లి | బీసీ | బీసీ |
| వేంసూరు | బీసీ మహిళ | బీసీ |
| మధిర | బీసీ మహిళ | బీసీ మహిళ |
| కూసుమంచి | బీసీ మహిళ | ఎస్టీ |
| కల్లూరు | బీసీ మహిళ | ఎస్టీ మహిళ |
| ఎర్రుపాలెం | జనరల్ మహిళ | ఎస్సీ |
| రఘునాథపాలెం | జనరల్ | బీసీ |
| కారేపల్లి | జనరల్ | జనరల్ మహిళ |
| ఏన్కూరు | ఎస్టీ మహిళ | జనరల్ |
| కామేపల్లి | ఎస్టీ | జనరల్ మహిళ |



## బౌద్ధ క్షేత్ర అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం : కలెక్టర్ అనుదీప్

బౌద్ధ క్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ఖరారు 50 లక్షల రూపాయల నిధుల కేటాయింపు.. సైట్ మ్యూజియం ఏర్పాటు పై ఆదేశాలు

**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్27:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యాచరణను నెల రోజులలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టర్ ఛాంబర్లో పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావుతో శనివారం సమావేశమైన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ బౌద్ధ క్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేసి వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. సంరక్షణ పనుల కోసం రాష్ట్ర పురావస్తు శాఖకు 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ సంచాలకుడు ప్రొఫెసర్ అర్జున్ రావు మాట్లాడుతూ 1970 నుంచి 1990 వరకు జరిగిన త్రవ్వకాలలో మహాస్థూపం, విహారాలు, చైత్యాలు, బుధ్ధవిగ్రహాలు, నాణేలు, శాతవాహన ఇక్ష్వాకు, కాలానికి చెందిన పురా వస్తువులు బయటపడ్డాయని గుర్తు చేశారు. ఇవన్నింటిని సైట్ మ్యూజి యంగా బౌద్ధ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసే ప్రణాళికను వివరించారు. ఈ తనిఖీలో ఉప సంచాలకులు పి. నాగరాజు, నర్సింగ్ సహాయ సంచాల కులు బుజ్జి, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి పాల్గొన్నారు.

## మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల

# సందడి షురూ..

జడ్పిటిసి ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు

రెండు స్థానాలు మినహా అన్ని ఎంపీపీలు ఎస్టిలకే కేటాయింపు

పార్టీ కార్యాలయాల్లో ఆశావాహుల సందడి

**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ శనివారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. చాలా కాలంగా స్తబ్దంగా ఉన్న రాజకీయ పార్టీలు ఆశావాహుల హడావిడితో ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక సమరానికి రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశవహుల్లో సందడి నెలకొంది ప్రస్తుత అధికారి పార్టీ వైపే అందరి చూపు ఉండడంతో గతంలో పోటీ చేసిన వారు ప్రస్తుతం పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారు అలానే గెలుపు దిశగా పయనిస్తున్నామని తమ బలగంతో ముఖ్య నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైన తెలుస్తోంది. ఎలాగైనా ఈసారి తాము గెలిచి చూపిస్తామని ఓవైపు ఆశావాహులు చెప్తుంటే గతంలో తాము పోటీ చేసిన స్థానంలో మెజారిటీ తమకే వచ్చిందని ఈసారి కూడా తమకు అవకాశం కల్పించాలంటూ మాజీలు పావులు కలుపుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు .ఏది ఏమైనా పార్టీలు మాత్రం గెలుపు గుర్రాలను ఎంపిక చేసే పనిలో పడ్డట్టు తెలుస్తోంది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 22 మండలాల్లో అత్యధికంగా ఎంపీపీ స్థానాలు ఎస్టీలకు కేటాయించడం జరిగింది 20 స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించగా ఒక స్థానం బీసీకి మరి ఒకటి జనరల్ స్థానంగా కేటాయించారు. 22 జడ్పిటిసి స్థానాలలో ఎస్టీలకు 10 బీసీలకు 7, ఎస్సీ 1, జనరల్ స్థానాలు నాలుగు గా కేటా యించారు. ఎంపీపీ స్థానాలలో ఆళ్లపల్లి ఎస్టీ (జనరల్), అన్నపురెడ్డిపల్లి ఎస్టీ (మహిళ), భద్రాచలం ఎస్టి (మహిళ), చంద్రగొండ ఎస్టీ (జనరల్), చెర్ల ఎస్టీ (మహిళ), చుంచుపల్లి ఎస్టి (మహిళ), దుమ్ముగూడెం ఎస్టీ (జనరల్), గుండాల ఎస్టీ (మహిళ), జూలూరుపాడు ఎస్టి (జనరల్), కరగ్గూడం ఎస్టీ (జనరల్), లక్షీ ్మదేపల్లి ఎస్టి (మహిళ), మణుగూరు ఎస్టీ (జనరల్), ములకలపల్లి ఎస్టీ (జనరల్), పాల్వంచ ఎస్. టి (మహిళా), పినపాక ఎస్టి (మహిళ), సుజాతనగర్ ఎస్టీ (జనరల్), టేకులపల్లి ఎస్టి (మహిళ), ఎల్లందు ఎస్టీ (జనరల్), అశ్వరావుపేట ఎస్టీ (మహిళ), అశ్వాపు రం ఎస్టీ (జనరల్), బూర్గం పాడు బీసీ (జనరల్ ),దమ్మపేట (జనరల్) గా రిజర్వేషన్ కేటాయించారు. జడ్పిటిసి స్థానాలకు అశ్వరావుపేట ఎస్టి( మహిళ), దమ్మపేట ఎస్టి (మహిళ), పాల్వంచ ఎస్టి (మహిళ), లక్షీ ్మదేవి పల్లి ఎస్టీ (జనరల్), పినపాక ఎస్టి (జనరల్), చంద్రగొండ ఎస్టి (మహిళ), అశ్వాపురం ఎస్టీ (జనరల్), అన్నపురెడ్డిపల్లి ఎస్టీ (జనరల్) ,బూర్గంపాడు ఎస్టీ (జనరల్) ,మణుగూరు ఎస్టి (మహిళ), చుంచుపల్లి ఎస్సీ (జనరల్), భద్రాచలం బీసీ (మహిళ) ,జూలూరుపాడు బీసీ (జనరల్) ,సుజాతనగర్ బీసీ (జనరల్), ఎల్లందు బీసీ (జనరల్), చెర్ల బీసీ (జనరల్) ,ములకలపల్లి బీసీ (మహిళ), కరగ్గూడం బీసీ (మహిళ) ,అల్లపల్లి (జనరల్) ,దుమ్ముగూడెం (జనరల్), గుండాల (జనరల్) ,టేకులపల్లి (జనరల్) స్థానాలుగా రిజర్వేషన్లు కేటాయించారు.

# భార్య సూత్రధారిగా భర్తను కడతేర్చిన వైనం



మధిర సెప్టెంబర్ ప్రభాతవార్త

ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పై లోతైన విచారణతో మిస్టరీని ఛేదించి నలుగురు నిందితులను మధిర పట్టణ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచారు. మృతుడు అతని భార్య మధ్య ఉన్న విభేదాలతో భార్య సూత్రధారిగా భర్తను కడ తేర్చిన ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ దోమల రమేష్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. సెప్టెంబర్ 8 న రాత్రి మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాలసాని మురళి (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. భవన నిర్మాణ కార్మికునిగా తన తండ్రితో పాటు రోజు పనులకు వెళ్లి వచ్చే ఇతను సంఘటన జరిగిన రోజు కూడా ఖమ్మం చేసి తిరిగి ఇంటికి వచ్చి తండ్రితో పాటు భోజనం చేసి నిద్రపోయాడు. తెల్లవారి చూసేసరికి మృతి చెంది ఉండటంతో పాటు అతని శరీరంపై గాయాలు ఉండడం గుర్తించిన తల్లిదండ్రులు కొడుకు మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసిన పట్టణ సీఐ దోమల రమేష్ కేసు పై అనుమానం చేస్తూ మిస్టరీ గా దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో అతనికి భార్య కు మధ్య కొంతకాలంగా మనస్పర్థలు చోటుచేసుకున్నాయని, ఈ క్రమంలో ఆమె కుటుంబ సభ్యులు ఇతను పై దాడి చేసి గాయపరిచారు అన్న అంశాలను పరిగణలోకి తీసుకొని పలుకోనాల్లో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మృతుని భార్య బాలసాని మాధవి అలియాస్ ముత్తమ్మ ను విచారించగా, కేసు మిస్టరీ వీడినట్లు సిఐ వెల్లడించారు. భార్య మాధవి తో పాటు దుగ్గిరాల కార్తీక్, బొజ్జ గాని వెంకటేశ్వర్లు అలియాస్ పొట్టోడు , మానుపుడి గోపాల్ రావు అలియాస్ రాజు అలియాస్ మేడ గోపి అలియాస్ మేడా గోపాలరావు దోషులుగా చేరడంతో వారిని అదుపులోకి తీసుకొని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో మధిర టౌన్ ఎస్సై లు కిషోర్, చంద్రశేఖర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

# రిజర్వేషన్లతో ఖంగుతిన్న ఆశావహులు

## బిసిలకే అగ్ర తాంబూలం
## ఎస్సీ, ఎస్టీలు ఉన్నచోట జనరల్
## ఓసీలకు దక్కిన రిజర్వేషన్లు

తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త




గ్రామపంచాయితీ ఎంపిటిసిలకు సంబందించి మండల పరిషత్ కార్యాలయంలో రిజిర్వేషన్లు ప్రకటించడంతో ఆశావాహులంతా ఒక్కసారి ఖంగుతిన్నారు. అనుకున్నదొక్కటి.. అయిం దొకటి... బోల్తా కొట్టిందిలే బుల్‌బుల్ పిట్ట అన్న చందంగా నాయకులందరూ ఒకటి అనుకుంటే రిజర్వేషన్ల పుణ్యమా అంటూ నాయకుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. తల్లాడ మేజర్ పంచాయితీ బిసి జనరల్ కాగా, మూడు ఎంపిటిసిలు కూడా బిసిలకు రిజర్వేషన్లు కావడంతో ఆశావాహులు బిక్క ముఖంతో కనిపించారు. అలాగే కుర్నవల్లి, అన్నారుగూడెం, మల్లవరం, పినపాక, గోపాల్‌పేట పంచాయితీలలో ప్రధాన రాజకీయ నాయకుల ఆశలన్నీ బుగ్గిపాలయ్యాయి. అయితే ఆయా గ్రామాల్లోని ఎంపిటిసిలు మాత్రం జనరల్ ఓసి కావడంతో కొంత ఆశాజనకంగానే ఉన్నా సాధారణంగా రాజకీయ నాయకులు గ్రామపంచాయితీల పైనే ఎక్కువ మోజు చూపుతుంటారు. ఇది ఇలా ఉంటే అంబేద్కర్ నగర్‌లో వంద శాతం ఓటర్లు దళితులు కాగా అక్కడ ఓసి జనరల్ కాగా, మల్సూరు తండాలో దాదాపు 98 శాతం గిరిజనులుండగా అది ఓసి కావడంతో రిజర్వేషన్ల వ్యవహర శైలిపై ప్రజలు భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఎంపిపి ఎస్సీ మహిళ రిజర్వ్ అయింది. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, తహాశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, సూపర్డెంట్ వాణిశ్రీ పర్యవేక్షణలో డ్రా తీసే కార్యక్రమం చేపట్టారు.

# రసాభాసగా పంచాయితి వార్డు సభ్యుల మహిళ రిజర్వేషన్ సమావేశం

## కాంగ్రెస్ పార్టీకి అనుకూలమని
## అఖిలపక్షం నాయకులు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త)



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన గ్రామపంచాయితీ వార్డు సభ్యుల మహిళ రిజర్వేషన్ సమావేశం రసాభాసగా మారింది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అధ్యక్షతన లాటరీ విధానంలో శనివారం పంచాయతీ వార్డు సభ్యులు మహిళ రిజర్వేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళ వార్డుల విభజన రిజర్వేషన్ల కేటాయింపుల ప్రక్రియ శాస్త్రీయంగా లేదని అఖిల పక్ష నాయకులు ఆరోపించారు. పలు గ్రామ పంచాయితీల్లో చేపట్టిన మహిళ వార్డు విభజన గత పంచాయితి రాజ్ చట్టాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. బిసి, ఎస్సీ, ఓసి జనాభా ఓట్లర్లుగా ఉన్న బచ్చోడు తండా, అజ్మీరా తండా, చంద్రు తండా, గోల్ తండా పంచాయితీల్లో వార్డు సభ్యుల మహిళ రిజర్వేషన్ లో ఎస్సీ, బిసి లకి అన్యాయం జరిగిందని తెలిపారు. గతంలో చంద్రుతండా, బచ్చోడు తండాల్లో సర్పంచ్ రిజర్వేషన్ బిసి లకి కేటాయించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కాగా ఉన్నతాధికారులు జారీ చేసిన జీఓ ప్రకారమే వార్డు సభ్యుల మహిళ రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శారద, బిఆర్ఎస్ నాయకులు దేవరం దేవేందర్ రెడ్డి, గంట కృష్ణ, బిజెపి మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, టిడిపి మండల అధ్యక్షుడు నామా ప్రసాద్, న్యూడెమోక్రసీ గొర్రెపాటి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్, పొట్ల కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 11 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మణికొండ లో శనివారం అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలానికి చెందిన సివిల్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 11 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను రెండు లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన లక్కీ రెడ్డి హరి ప్రసాద్ రెడ్డి ని గుర్తించి రంగారెడ్డి జిల్లా మణికొండ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, దిటీ.ళి.జు. ఫణిందర్ ను, అట్టి



టాస్క్ లో పాల్గొన్న ఎస్సైలు రంజిత్ కుమార్, విజయకుమార్ లను, కానిస్టేబుల్స్ కృష్ణా రావు మరియు కిషన్ రావు లను, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సీపీ సునీల్ దత్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## 200 కిలోల గంజాయి దహనం



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 200 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ లా!!అర్డర్ పర్యవేక్షణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో నిర్వీర్యం చేశారు. ఖమ్మం వన్ టౌన్, ఖమ్మం టూ టౌన్, ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, కూసుమంచి, వి.యం.బంజారా, కారేపల్లి, పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బి సిఐ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిలో అమ్మవారు దర్శనం

తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



దసరా శరన్నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీ కనక దుర్గమ్మవారు ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి, తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ, మాధవి దంపతులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తల్లాడ తహాశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శనివారం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్‌ను కలిసి రెవెన్యూ పరంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు కలగకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విస్తా కాంప్లెక్స్‌కు చేరిన వర్షపు నీరు -బీఆర్ఎస్

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రామాలయం చుట్టూ ఉన్న విస్తా కాంప్లెక్స్ వద్దకు వర్షపు నీరు చేరి అన్నదాన సత్రంలో కూడా నీరు రావడం చూస్తుంటే ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేకపోవడం ద్వారా ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుందని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ విమర్శించారు. ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికల చర్యలు చేపట్టాలని, ప్రతి సంవత్సరం ఇలానే జరగటం వల్ల భక్తులు ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## గిరిజన కార్మికుల గోడు గిరిజన ఎమ్మెల్యేలకు పట్టదా?

### -15రోజులుగా సమ్మెచేస్తున్నా నోరు విప్పని ఎమ్మెల్యేలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అధికారపార్టీ గిరిజన ఎమ్మెల్యేలకు గిరిజన కార్మికుల గోడు పట్టదా? 15రోజులుగా సమ్మెచేస్తూ ఆకలిపోరాటం చేస్తున్న గిరిజన కార్మికుల సమస్యలపై జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఎందుకు వత్తి తేవటం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి ప్రశ్నించారు. ఐటీడీఏ వద్ద సమ్మెను ఉద్దేశించి బ్రహ్మాచారి మాట్లాడుతూ ... గిరిజన కార్మికుల జీతాలు తగ్గించి,10నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం హాస్టల్ వర్కర్లను అన్యాయంగా రోడ్డున పడేసిందన్నారు.ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు,5గురు గిరిజన ఎమ్మెల్యేలు వుండి గిరిజన కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.జీతాలు తగ్గించే జీవో64,జీవో527ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.25నుండి 30సంవత్సరాలుగా రాని సమస్యలను లేని సమస్యలను సృష్టించి హాస్టల్ వర్కర్ల నోటికాడ బువ్వ గుంజు కోవటం గిరిజన జాతికే ద్రోహం చేయటమే అవుతుందని దుయ్యబట్టారు. డైలీవేజ్,ఔట్ సోర్సింగ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేసే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీయం పట్టణ కమిటి సభ్యులు భూపేందర్, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వండాల మంగమ్మ, కుమారి,లక్ష్మీ,దర్మమ్మ,రామారావు, ఈశ్వర్,వెంకట్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుతాం

### -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం, పరిష్కారం కోసం, దుమ్ముగూడెం మండలంలో ప్రధాన రహదారి మరమ్మతుల కోసం జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ దుమ్ముగూడెం, పెద్దనల్లబెల్లి, గౌరారం, పెద్దబండిరేవు, ములకనాపల్లి, జిన్నెల గూడెం ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ... ప్రధాన రహదారి మరమత్తుల కోసం జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవ్వటం వల్లనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎర్రజెండా ఎప్పుడూ ప్రజల పక్షం నిలబడి పోరాటం చేస్తుంది అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఎం సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి శ్రీనుబాబు, సరియం కోటేశ్వరరావు, సోయం వీర్రాజు, పాయం హరిబాబు, బైరెడ్డి సతీష్, రాజేష్, దల్లి వేణు, బర్రి నరసింహారావు, ముక్క గణేష్ రెడ్డి, యాకోబు రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మయుద్ధం పిలుస్తోంది కదిలి రా ఆదివాసీ

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



నేడు జరుగబోయే ఆదివాసీ అధర్మ యుద్ధం పిలుస్తోంది కదిలి రా ఆదివాసి అని బూర్గంపహాడ్ మండలం ఆదివాసీ మండలం అధ్యక్షులు తాటి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని ఆదివాసి లతో కలిసి ఆయన శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈ ప్రపంచానికి దారి చూపిన మనం, ఈ రోజు మన ఉనికే ప్రమాదంలో పడినప్పుడు నిశ్శబ్దంగా ఉంటున్నామని అన్నారు. జాతి గౌరవాన్ని,అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి,అక్రమంగా ఎస్టీ జాబితాలో చేరి మన హక్కులను లాక్కుంటున్న లంబడి,సుగాలి వంటి తెగలను పారద్రోలడానికి సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. విద్య,ఉద్యోగాల్లో మనకు రావలసిన రిజర్వేషన్లు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని కోరారు. ఇప్పుడే మేల్కొనకపోతే భవిష్యత్తులో మన ఉనికికే ప్రశ్నార్థకం మారుతుందని, జాతిని కాపాడుకునే బాధ్యత మనదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం కన్వీనర్ గనిబోయిన చిపిరయ్య,మాజీ జెడ్పీటీసీ బట్టావిజయ్ గాంధీ,సున్నంభిమ రాజు,బొర్రాభద్రయ్య, పొడియం నరేంద్ర,కురసంవెంకన్న,గోవింద్,మెండిబాస్కార్,దనసరిశ్రీను,సంపకనాగేంద్రావు,ముర్రరాంబాబు, పాయంరాజు,కణితీదేవ,కాక శ్రీను,ఆదివాసీ పెద్దలు, రాష్ట్ర నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ పావని ఔదార్యం

### -విద్యాధరి ఫౌండేషన్ కు రూ.10 వేలు విరాళం

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



కొత్తగూడెంలోని విద్యాధరి ఫౌండేషన్ కు మహిళా కానిస్టేబుల్ రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి. పావని, విద్యాధరి ఫౌండేషన్ అధ్యక్షులు బైరి రాజేష్ ఖన్నాకు శనివారం కొత్తగూడెంలో అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ పావని మాట్లాడుతూ విద్యాధరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేదలకు, మారుమూల ప్రాంత ఆదివాసీలకు, అనాధలకు ఉపయోగపడుతున్నాయన్నారు. తనవంతుగా సహాయ సహకారమందించే దానిలో భాగంగా రూ. 10000 విరాళం అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ ఉండి ఉన్నత చదువులు చదువుకోలేని విద్యార్థినీ విద్యార్థులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. దీంతోపాటుగా పేద ప్రజలకు, అనాధలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు, అనాథలకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించాలనుకునే వారు ఫౌండేషన్ సభ్యులు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధరి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విస్తా కాంప్లెక్స్ ముంపుకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తో గోదావరి వరద క్రమంగా పెరుగుతున్న అలర్ట్‌గా ఉండవలసిన ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా విస్తా కాంప్లెక్స్, నిత్య అన్నదాన సత్రం ముంపుకు గురయ్యాయని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. కరకట్ట స్లూయిజులు, పట్టణ డ్రైనేజ్ బ్యాక్ వాటర్ సమస్యతో ముంపుకు సంబంధించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని, ఫలితంగానే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు కేటాయించి కలకట్ట అభివృద్ధి తో పాటు పట్టణంలోని బ్యాక్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.




## ధాన్యలక్ష్మి అలంకారంలో పర్ణశాలలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ క్షేత్రమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఆరవ రోజు అయిన శ్రీలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కుంకుమార్చనలో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. చక్కెరపొంగలి ప్రసాదాన్ని నివేదించి భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్, ఆలయ అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు. కాగా నేడు అమ్మవారు శ్రీ విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## బ్రహ్మారెడ్డికి ఘన నివాళి

సారపాక, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:

ఇటీవల మరణించిన సారపాక లోని ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి విగ్రహానికి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భజన సతీష్ ,ఇంగువ రమేష్, ఆర్కే రమణారెడ్డి, ప్రగతి బుక్ షాప్ వెంకటేశ్వర రెడ్డి ,తదితరులు ఉన్నారు.



## విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలో గల బ్రాహ్మణవీధిలో గల విశ్వక్సేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగ రంగం వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శనివారం అమ్మవారి విజయలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వగా అనేకమంది మహిళా భక్తులు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమపూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా .. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

- ఆడిపాడిన మహిళలు
- అలరించిన చిన్నారుల కోలాట నృత్యాలు
- బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలు అభివృద్ధి పథంలో సాగాలి

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:





భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, జీవనాడిగా ప్రతీ ఏటా జరుపుకునే బతుకమ్మను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి అరుణ పతాకం ఎగురుతుండగా నృత్యాలు చేశారు. చిన్నారులు చేసిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు ఎస్కే సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుక అద్దం పడుతుందని, మహిళలంతా ఒక వేదిక వద్దకు చేరుకుని పండుగ వాతావరణంలో ఐక్యతను చాటడం అభినందనీయం అన్నారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ వేడుక వాతావరణంలో ఆరోగ్య కరమైన పలు మార్పులను తీసుకొస్తుందని తెలిపారు. బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలంతా ఆర్థికాభివృద్ధి సాధించాలని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలు అక్రమాలపై భారతజాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి తోటి మహిళలకు అండగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు వెంకట్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

- బస్తి, గ్రామ కూడళ్ళల్లో విద్యుత్, పారిశుద్ధం మెరుగుపర్చాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త సెప్టెంబర్ 26:



బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబందించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతి, పోలిసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఆయన ఫోన్లో తగుసూచనలు, సలహాలు అందించారు. ఘాట్లలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుద్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలిసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తి సెంటర్లలో, దుర్గామాత మంటపాల, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధం పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి..

కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:




శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి పి. విజయలక్ష్మి, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి ఏ.శ్రీలత, డీఎస్ఓ రుక్మిణి, బి.సి. సంఘ నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కొదుమూరి సత్యనారాయణ, గుమలాపురం సత్యనారాయణ , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## కమర్షియల్ టాక్స్ ఆఫీసర్గా అరుణకుమారి

చుంచుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :






జిల్లాలోని చుంచుపల్లి మండలం నందా తండాకు చెందిన అరుణకుమారి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల్లో మెరిట్ సాధించి వాణిజ్య పన్నుల శాఖ అధికారినిగా నియమితులయ్యారు ఈ మేరకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందుకున్నారు నందా నాయక్ తండా కు చెందిన బాలు నాయక్ మనవరాలు అమర్ సింగ్ కౌసల్య కుమార్తె అయిన అరుణకుమారి కొత్తగూడెం లిటిల్ బర్డ్ స్కూల్ విద్యాభ్యాసం చేశారు కృష్ణవేణి కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు తర్వాత కామినేని మెడికల్ కాలేజ్ ఆఫ్ డాక్టర్లు యూజీ పిజి చదివి యూనివర్సిటీ టాపర్గా నిలిచారు గోల్డ్ మెడల్ సాధించారు చిన్న వయసులో తల్లిదండ్రులను కోల్పోయిన అరుణకుమారి మనోధైర్యంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ప్రతి ఒక్కరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. అటుతల్లిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ ఇటు సరస్వతీ పుత్రికగా చదువులో రాణించి అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అహలే సున్నత్ జమాత్ ఆధ్వర్యంలో ఉచిత ఆన్లైన్ సేవలు..

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ స్కిమ్స్ దరఖాస్తులు ఉచిత ఆన్లైన్
- ఏఎస్జే చైర్మన్ ఎం.ఏ.రజాక్

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ముస్లిం మైనార్టీలకు ప్రకటించిన నూతన స్కిమ్స్ అయిన ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజనకి, రేవంత్ అన్న కా సహారా అనే పథకాలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ జారీచేసిందని, ఈ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనుటకు అక్టోబర్ 6 వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంలోని ఏయస్జే జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యంఏ. రజాక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు కోసం ప్రకటించిన ఈ రెండు పథకాలకు ఆన్లైన్ దరఖాస్తులు చేయుటకు చివరి తేది అక్టోబర్ 6 అని, ఏ.యస్.జే. ద్వారా ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే మహిళాలకు సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా, ఏలాంటి రుసుం లేకుండా ఆన్లైన్ ధరఖాస్తులు చేయించి ఇవ్వబడును అని, ఉచిత ఆన్లైన్ దరఖాస్తు కోసం సంస్థ భాధ్యులులకు 8886934260 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, అధికార ప్రతినిధి అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్ ఖీస్తీ, మదీన అక్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణ, తవ్వకాలు జరిపితే చర్యలు

- జూలూరుపాడు తహసీల్దార్ శ్రీనివాస్

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:



ప్రభుత్వ భూమలను ఆక్రమించడం, ఎటువంటి అనుమతులు లేకుండా భూముల్లో తవ్వకాలు జరిపితే శాఖాపరమైన చర్యలు తప్పవని జూలూరుపాడు తహశీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల అవసరాల మేరకు, ఇళ్ల నిర్మాణం కోసం గ్రావెల్ కు నిర్దిష్ట నియమాలతో అనుమతిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో జెసిబిలతో తవ్వి, గ్రావెల్ ను అక్రమంగా కొందరు తరలిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అంతేగాక సాగునీటి చెరువులు, కుంటలను ఆక్రమించడం, శిఖం భూముల్లో తవ్వకాలు జరపడం కూడా నేరమేనని అన్నారు. ఇటువంటి అక్రమాలపై పూర్తి నిఘా ఉంచామని, పట్టుపడితే వాహనాలతో పాటు సంబంధిత వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో ఇటువంటి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని, నియంత్రణ కోసం పోలీస్ శాఖ సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# మండలంలో మరో 223 ఇందిరమ్మ ఇల్లు మంజూరు

- ఇందిరమ్మ కమిటీ సమక్షంలో తాసిల్దార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ
- అధికార పార్టీ నాయకుల మొఖంలో కొత్త జోష్
- ఉత్సాహంతో ఉరకలు వేస్తున్న యువ నాయకులు

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల లో భాగంగా గత కొన్ని రోజుల క్రితం ఎస్టీలకు మండలంలోని 243 ఇండ్లు మంజూరు అయిన విషయము తెలిసిందే ఇకపోతే ఈ నెల 24న అశ్వరావుపేట నియోజకవర్గం లోని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఎస్టిలో అర్హులైన నియోజకవర్గంలోనే మంజూరైన 1000 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మంత్రి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా అందులోని భాగంగానే నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు శనివారం మండలంలో ఎంపికైన లభ్యధారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మండల సీనియర్ నాయకులు సమక్షంలో తాసిల్దార్ సంధ్యారాణి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టా ల ను అందజేసినారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా చంద్రుగొండ మండలానికి 223 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలోని 14 గ్రామపంచాయతీలలో ఉన్న ఎస్టీల జాబితా గుర్తించి ఇండ్లను ఎంపిక చేయటం జరిగిందన్నారు. చంద్రుగొండ గ్రామపంచాయతీలో (1)వెంకటాయ తండా గ్రామపంచాయతీలో (20)దామరచర్ల గ్రామపంచాయతీలో (2)గుర్రాయి గూడెం గ్రామపంచాయతీలో (5) సీతయ్య గూడెం గ్రామపంచాయతీలో (7) మంగయ్య బంజర గ్రామపంచాయతీలో ( 8) రేపల్లె వాడ గ్రామపంచాయతీలో ( 9 )రావికంపాడు గ్రామపంచాయతీలో (13) తిప్పనపల్లి గ్రామపంచాయతీలో (12) మద్దుకూరు గ్రామపంచాయతీ (7)గానుగుపాడు గ్రామపంచాయతీలో (5) పోకల గూడెం గ్రామపంచాయతీలో (21)తుంగారం గ్రామపంచాయతీలో (13) మొత్తం 223 ఇండ్లను ఇందిరమ్మ కమిటీ ద్వారా ఆయా గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అందజేయటం జరిగిందన్నారు. మంజూరైన ఇండ్లను ఎప్పుడు తమకి పట్టాలు అందజేస్తారా అని ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు శనివారం



అందజేయడంతో వారి ముఖంలో ఆనందం ఇంత అంత కాదన్నారు ఎప్పుడెప్పుడు ఇల్లు కట్టుకోవాలని ఎదురు చూస్తున్న పేదల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అదే కాకుండా మరికొద్ది రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలు కు సిద్ధమవుతున్న తరుణంలో ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలు అందించే బాధ్యత పార్టీ స్థానిక కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీకి అప్పజెప్పడంతో కార్యకర్తల్లో మరింత జోష్ నింపుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. కార్యకర్తల ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేసే ది కార్యకర్తలే అని తెలిపారు. గత ప్రభుత్వం చేయలేని పని ఈ ప్రభుత్వం చేసి చూపిస్తుంది అన్నారు కాంగ్రెస్ ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తే కాంగ్రెస్ పార్టీ గెలుపు ఎవరు ఆపలేరు అన్నారు. ముఖ్యముగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల లో ఫ్రీ బస్ ఉచిత కరెంటు రైతు భరోసా రైతు రుణమాఫీ . రైతులకు బోనస్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కోసం 10 ఏళ్లకు పైగా ఎదురుచూసిన ప్రజలకు ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడవకముందే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇందిర ఇండ్లు మంజూరు చేసి సంక్షేమ పథకాలలో కాంగ్రెస్ దూసుకుపోతుంది అన్నారు.కాంగ్రెస్ కి మరోసారి పట్టం కట్టేందుకు ఈ రెండు సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతుంది అని ఆశ భావం వ్యక్తం చేశారు ఇది ఇలా ఉంటే....... మండల కేంద్రంలోని కాంగ్రెస్ వర్గపోరుతో రెండు వర్గాలుగా విడిపోయి పైకి కలిసి ఉంటున్నట్టు నటిస్తున్న లోపల మాత్రం కత్తులు దూసుకున్నట్లు గ్రూపు రాజకీయాలు చేస్తూ ఈ మధ్యకాలంలో వార్తల్లో ఎక్కిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయానికి ఒకే తాటిపై వచ్చి శనివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు మండల ఇరువర్గాల నాయకులు కలిసి దసరా పండగ ముందే వచ్చింది అన్నట్లుగా పండగ వాతావరణంలో తాసిల్దార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేయటం చూస్తే ఇది పార్టీకి శుభ సూచకమే అని చెప్పుకోవచ్చు ఇలానే కలిసి పని చేసి పార్టీని మండలంలో కాంగ్రెస్ కంచుకోట అనే రికార్డుని గుర్తు చేసేలా పార్టీని బలోపేతం చేసే అందుకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాస్త చొరవ తీసుకొని గ్రూప్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టించే బాధ్యత ఎమ్మెల్యే పై ఎంతైనా ఉంది ..... మండలానికి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడమే కాదు పార్టీని కూడా అదే రీతిలో బలోపేతం చేయటంపై కూడా ఎమ్మెల్యే జారే తో పాటు అధిష్టానం కూడా దృష్టి సారిస్తే అత్యధిక మెజారిటీతో ఎంపీటీసీ సర్పంచులు జడ్పిటిసి నీ అవలీలగా గెలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది ...




## అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:



శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీ, రేగిశిలీ రాధా కృష్ణ దేవాలయం లో శనివారం జరిగిన అన్నదానం కార్యక్రమాలలో కొత్వాల పాల్గొని మాట్లాడుతూ: సమాజంలోని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని అన్నారు. అన్నదానం చేసే వారికి అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కందుకూరి రాము, దారా చిరంజీవి, వై. వెంకటేశ్వరరావు, వజ్జల రాము, యాసా రాంచంద్రారెడ్డి, శి. రాంబాబు, మురళీ, యమ్మన వెంకటేశ్వరరావు, రేనాటి మాధవరావు, శీరీ. జాని, వేణు, కళ్యాణి, మోహన్, సందు ప్రభాకర్, అజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ని కలిసిన కాంపెల్లి కనకేష్ పటేల్

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు లతో కలిసి పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ హైదరాబాద్ బిఆర్ఎస్ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు ని కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కాంపెల్లి కనకేష్ పటేల్ తో మాట్లాడుతూ... రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని రైతులు అరిగోశ పడుతున్నారని మీ ప్రాంతంలో రైతులకు సరిపడా యూరియా అందుతుందా అని, రైతులకు యూరియా సరిపడా అందకపోతే వారి తరపున యూరియా కేంద్రాల వద్ద అధికారులను నిలదీయాలని, రైతులకు అండగా నిలబడాలి అని, మీ ప్రాంతంలోని రైతులకి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది అని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మీ మండలంలో ఎంపీపీని అలాగే జడ్పిటిసి ని గెలిపించుకుని జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ పీఠం కైవసం చేసుకోవడానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు చెప్పినటువంటి 6 గ్యారంటీలు 420 హామీలపై కాంగ్రెస్ పార్టీ వారిని నిలదీస్తూ ప్రజల్లోకి వెళ్లి వారు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే వరకు ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేయాలని అన్నారు. కాంపెల్లి కనకేష్ పటేల్ తోపాటు కేటీఆర్ ని గోవాడ గుణ చరిత్ కూరెల్లి మురళీమోహన్ తదితరులు కలిశారు.

## బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబిర్ పాషా, సీఐ వెంకటేశ్వర్లు

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:



బతుకమ్మ పండుగ ఏర్పాటను పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ భాష ,ది। వెంకటేశ్వర్లు మండల కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోనేరు పూర్ణచందర్రావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్,ప్రసాద్,విరాచారి, కోడూరి రమేష్, శ్రీ రమణ రెడ్డి,జగన్,నరేష్, పుల్లయ్య, పల్లా పోతూ సాయిబాబా, పంచాయతీ కార్యదర్శి వంశీ, తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచులకు వసుంధర కానుకలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

వసుంధర షాపింగ్ మాల్ కొత్తగూడెం ..వారు బతుకమ్మ పండుగ కి అందిస్తున్న బహుమతుల వెల్లువ మొదలైంది. మొదటి బహుమతి గా రూ. 10 వేలు విలువ చేసే పట్టుచీర, రెండవ బహుమతి 5,000 విలువైన పట్టుచీర, మూడవ బహుమతి 3000 విలువైన పట్టుచీర అందిస్తున్నారు. సద్దుల బతుకమ్మ రోజు సోమవారంనాడు గణేష్ బస్తీలోని తాటిపల్లి ఎన్ క్లేవ్ లో సంబురాలు నిర్వహించున్నారు.

## నేడు రేబీస్ వ్యాక్సిన్ క్యాంప్

- మణుగూరు పశువైద్యశాల డాక్టర్ ఎన్నమల్ల సరస్వతి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :** నేడు మణుగూరు పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు రేబీస్ వ్యాక్సిన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మణుగూరు పశువైద్యశాల డాక్టర్ ఎన్నమల్ల సరస్వతి తెలిపారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జంతు పెంపకందారులు ఈ వ్యాక్సిన్ తమ జంతువులకు వేయించుకోవాలన్నారు. ఈ క్యాంప్ ఉదయం 9గంటల నుంచి 11గంటలవరకు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంబటి



**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 27 :**

నూతనంగా ఏర్పడిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరవును ఎంపిక చేసినట్లు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి డిప్యూటీ సీఎం భట్టి కి మండలంలో వీర విధేయుడుగా ఉంటూ ఆనాటి నుంచి నేటి వరకు పార్టీ నడిపించడంలో ముందుండి పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నమ్మకమైన వ్యక్తిగా నిర్వహిస్తున్నరు ఈ క్రమంలో మత్కేపల్లి మార్కెట్ ఏర్పడిన దగ్గర్నుంచి ఉరిస్తు వస్తున్న ఈ పదవి శనివారం ఉత్తర్వులు వెలువలడం తో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు అతనితోపాటు వైస్ చైర్మన్ గా చిన్న మండవ గ్రామానికి చెందిన పర్స గాని తిరుపతిరావును ఎంపిక చేశారు వీరితో పాటు 16 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# స్థానికంపై "సందిగ్ధమే"నా..

**- 42 శాతం బీసీ రిజర్వేషనపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**- ప్రభుత్వ జీవోతో గల్లంతైన ఆశవాహుల ఆశలు**

**- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయం**

**మధిర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 42 బీసీ రిజర్వేషన్ జీవో హైకోర్టు విచారణ నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేసిన క్రమంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కు సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చుకునే దిశగా పంచాయతీరాజ్ చట్టంలోని 289 ఏ ను సవరిస్తూ జీవోను విడుదల చేయడం తెలిసిందే. అయితే ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించిన ప్రైవేటు వ్యక్తి రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరడం తో ఈ ప్రక్రియపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రిజర్వేషన్లకు సంబంధించి గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్లో ఉన్న సందర్భంలో జీవో విడుదలపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకుంటుందని హైకోర్టు ప్రశ్నించడం ఇదే క్రమంలో తాము జోక్యం చేసుకోవద్దు అంటే పది రోజుల వరకు ఎన్నికల కు వెళ్ళమని హామీ ఇవ్వాలని ధర్మాసనం కోరడం జరిగింది. నోటిఫికేషన్లకు ముందే పిటిషన్ దాఖలైన కారణంగా ఒకవేళ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ చట్ట ప్రకారం విచారణ నిర్వహిస్తామని పేర్కొనడం గమనార్హం. దీంతో ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమంటూ ఇచ్చిన జీవో ఆదేశాలతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇస్తుందా లేక కోర్టు తుది తీర్పు వెల్లడించే వరకు ప్రక్రియను నిలుపుదల చేస్తుందనేది సందిగ్ధంగా మారింది. ఒకవేళ నోటిఫికేషన్ విడుదల చేసినట్లయితే హైకోర్టు విచారణ సందర్భంగా ఇచ్చే కీలక ఆదేశాలు పరిగణలోకి తీసుకోబడతాయా అంటే తప్పనిసరిగా కేసు ప్రొసీడింగ్ లో ఉండగా ప్రక్రియను చేపట్టడం న్యాయవిరుద్ధంగా మారుతుందని పలువురు న్యాయ కోవిదులు అభిప్రాయం వ్యక్తం చేయడం గుర్తించాల్సి న విషయం.

**- నియోజకవర్గంలో ఎంపీపీ జడ్పిటిసిల రిజర్వేషన్లు**

మధిర మండలం ఎంపీపీ బీసీ మహిళలకు జడ్పిటిసి బీసీ మహిళలకు కేటాయించారు. ఎరుపాలెం మండలం ఎంపీపీ జనరల్ మహిళకు జడ్పిటిసి ఎస్సీ కి దక్కింది. బోనకల్ మండలం జడ్పిటిసి బీసీ మహిళ, ఎంపీపీ బీసీ జనరల్, చింతకాని మండలం జడ్పిటిసి జనరల్, ఎంపీపీ ఎస్సీ లకు కేటాయించారు. ముదిగొండ మండలం జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు రెండు ఎస్సీ లకు కేటాయించారు.

**- ప్రస్తుత రిజర్వేషన్లతో గల్లంతైన ఆశావాహుల ఆశలు**

ప్రభుత్వం విడుదల చేసిన 42 శాతం రిజర్వేషన్ కనుకూలంగా నిర్దేశించిన ఎంపీపీ జడ్పిటిసి సర్పంచుల రిజర్వేషన్ ప్రక్రియ పై తీవ్ర ప్రభావం పడింది. ఆశావాహుల ఆశలను గల్లంతు చేసేలా రిజర్వేషన్ల నిర్ధారణ కావడంతో గ్రామాల్లో పాత కాపుల మోముల్లో ఆవేదనలు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇటీవల నిర్వహించిన జన కులగనన ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేయడంతో పాటు మహిళలకు బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయింపూ అనివార్యం రావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుత స్థానిక సంస్థల్లో తమ కు అవకాశం దక్కుతుందని ఆశించిన స్థానాల్లో రిజర్వేషన్ మారడంతో నాయకుల రాజకీయ భవిష్యత్తుపై గ్రామాల్లో తీవ్ర ప్రభావం పడే అవకాశం నెలకొన్నదని చర్చ కొనసాగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న సందిగ్ధత పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రస్తుతం మారిన రిజర్వేషన్ల మేరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా రాజకీయ పార్టీలకు ఒక రకంగా కష్టాలను తీసుకువచ్చిందని చెప్పవచ్చు.

# స్వయంకృషి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై శిక్షణ



**ముదిగొండ, ప్రభాత వార్త సెప్టెంబర్ 27:**

స్వయంకృషి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం శ్రీ శక్తి భవన్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల వివోఏలు, వివో అధ్యక్షురాళ్లకు నగదు రహిత లావాదేవీల ప్రాధాన్యం, డిజిటల్ పేమెంట్స్ విధానాలపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని శిక్షకులు సూచించారు. అనంతరం గతంలో పనిచేసిన సిబ్బందికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బతుకమ్మ సంబరాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సత్యనారాయణ, సీసీలు అనురాధ, నాగేశ్వరరావు, భీష్మ, రవి, సైదులు, సురేఖ, అకౌంటెంట్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలి

**- ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా**



**మధిర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

మధిర మండలంలో ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ధర్నాను నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు నాయకులు శీలం నరసింహారావు పాపినేని రామ నరసయ్య తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి అధికారులు అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. అనేక గ్రామంలో జరిగిన ఈ అన్యాయంపై బాధ్యునిగా స్థానిక ఎంపీడీవో ను తక్షణమే సస్పెండ్ చేయాలని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలు నిరుపేదలైన లబ్ధిదారులు ఉన్నారని ప్రభుత్వం ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి విదేశాల్లో ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి, ఆర్థికంగా వెసులుబాటు ఉన్నవారికి రాజకీయ పార్టీల నాయకులు ఒత్తిడి చేయడం ద్వారా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగిందని అన్నారు. తక్షణమే విచారణ నిర్వహించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు తమను అనర్హులుగా ఏ కారణం చేత ధ్రువీకరించారని ఎంపీడీవో వెంకటేశ్వర్లును ప్రశ్నించడం కనిపించింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ప డికంటి మురళి ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరా ములు గౌరరాజు ధనలక్ష్మి బాజినేని వెంకట నరసయ్య తొర్లికొండ రామ కిషోర్ వడిత్యాలాలు సాయి వెలిజాల గోపీనాథ్ ఎస్.కె మీరాభి వజ్రమ్మ రమణ సైదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 27 :**

తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. 7వ రోజు వేపకాయల బతుకమ్మ సందర్భంగా మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అనంతరం "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఆటలు, పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అంకం అరుణాదేవి, సిఎచ్ఓ మధుసూదనరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద, ఫార్మసిస్ట్ సత్యవతి, యమ్‌యల్‌యచ్‌పీలు దేవేందర్, ప్రవీణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు



**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 27**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం మహిళా సిబ్బంది బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళా వైద్యులు,సిబ్బంది పూలతో బతుకమ్మను పేర్చి ఆడుతూ పాడుతూ గౌరమ్మకు ప్రత్యేకంగా పూజలు చేశారు. నిరంతరం ఉద్యోగంలో బిజీగా ఉండే వైద్యులు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆట, పాటలతో ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యరాలు దుర్గాభవాని, పశువైద్యురాలు ఉజ్వల, సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాబిస్ వ్యాక్సిన్ కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

**- పశువైద్యురాలు ఉజ్వల**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:** రాబిస్ వ్యాక్సి న్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పశు వైద్యాధికారిని ఉజ్వల తెలియజేశారు. మండల పరిధిలోని ఇ బయ్యారం పశువైద్యశాలలో ఆమె మాట్లాడుతూ నేడు ర్యాబిస్ వ్యాక్సి న్ డే సందర్భంగా మణుగూరు వెటర్నరీ హాస్పటల్ లో ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. జంతు పెంపకం దారులు రాబిస్ వ్యాధి వ్యాక్సి న్ ను తమ పెంపుడు జంతువులకు వేయించుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 9 గంటలకు క్యాంప్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కృషికి దక్కిన ఫలితం

**-సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా టూరిజం ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఐటిడిఏ పీవో**

**భద్రాచలం, ప్రభాతవార్త :** అడవి బిడ్డల ఆచారాలు అపురూప జీవన విధానాలు సజీవ సంస్కృతికి భావితరాలకు విలువైన సమాచార వేదిక భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్ది పర్యాటకులను విశేషంగా ఆకర్షించినందుకు మ్యూజియంను ప్రాచుర్యంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నందుకు 2025 సంవత్సరానికి టూరిజం ఎక్సలెన్స్ అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో



భాగంగా శిల్పారామంలో జరిగిన ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి పాల్గొని సజీవ సంస్కృతికి నిలయంగా రూపుదిద్దుకున్న ట్రైబల్ మ్యూజియం గిరిజనుల ఆనాటి ఆచార సంప్రదాయాలు జీవన విధానం, పండుగలు ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా మ్యూజియం రూపంలో పర్యాటకులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరియు ఖండాంతరాలకు గిరిజన సంస్కృతిని తెలుసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చినందుకు మరియు పాత తరం ఆదివాసి గిరిజనుల వంటకాలు పర్యాటకులు ఆస్వాదించేలా అందుబాటులో తెచ్చినందుకు పిఓ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజును ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పర్యాటకశాఖ సిబ్బంది, సిని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

**-నేడు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకుదర్శనం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మీ అలంకారాలలో దర్శనమిస్తుండగా శనివారం ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులకు అభయమిచ్చారు. అర్చకస్వాములు ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని ధాన్యలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 3.30 గంటలకు నుంచి అమ్మవారికి సహస్రనామాలతో కుంకుమార్చన జరగగా అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం, స్వామి వారి తిరువీధి సేవ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణంలోని బాలకాండ పారాయణం చేశారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా ధాన్యలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అన్ని రకాల ధాన్యాలను ప్రసాదించేది ఈ అమ్మేనని, ఈ అమ్మని ఆరాధిస్తే ఈతి బాధలన్ని తొలగి సమయానికి తగు వానలు కురిసి దేశం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ ప్రధానమైన దేశసౌభాగ్యం కోసం అమ్మవారిని సేవిద్దామని సూచించారు. అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# కష్టపడి పనిచేసి అర్హతా పొందితే ఉద్యోగం గ్యారెంటీ

**-ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ ,సెప్టెంబర్28, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదవడమే కాకుండా పలు ఐటిఐ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న ఏటిసి సెంటర్లలో ట్రైనింగ్ తీసుకుంటే ఉద్యోగ అవకాశాలు తప్పకుండా వస్తాయని అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కృష్ణాసాగర్ గ్రామం నందుగల ఐటిఐ కాలేజ్ ప్రాంగణంలో నిర్మించిన ఏటిసి నూతన భవనాన్ని , ఎక్యుమెంట్స్ లను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పినపాక నియోజకవర్గం లో ప్రభుత్వ ఐటిఐకు అనుబంధంగా ఏటీసీల (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)ను మంజూరు చేసి పనులుపూర్తి ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి తొలి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను రాష్ట్రంలో నెలకొల్పారన్నారు.ప్రవేశాలు పొంది కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటోందని దీనికి కేవలం పదో తరగతి విద్యార్హత ఉంటే చాలని అన్నారు.నిష్ణాతులతో బోధన టాటా టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వీటిలో చేరిన విద్యార్థులకు ఆ సంస్థ సిబ్బందే ట్రైనింగ్ అందిస్తారన్నారు. ఇప్పటికే ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, ల్యాబ్లను నెలకొల్పారన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఉంటుందని ఏటీసీల్లో చేరిన వారికి ఉద్యోగం, స్వయం ఉపాధి పొందేలా శిక్షణ ఇస్తారన్నారు.



**-ఏడాది కోర్సులు**

ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యుఫ్యా క్చరింగ్ టెక్నీషియన్‌మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్‌ఆర్టిజన్ యూసింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ సంబంధించిన వాటికి ఏడాది కోర్సు ఉంటుందన్నారు.

**-రెండేళ్ల వ్యవధి కోర్సులు**

అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మెకానిక్ టెక్నీషియన్‌బేసిక్‌డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్(మెకానికల్)మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ తయారీ రెండేళ్ల లోపు సమయం పడుతుందన్నారు.

**-పరిశ్రమ 4.0 ఆధారిత కోర్సులు**

సంప్రదాయ ఐటీఐ కోర్సుల కన్నా ఏటీసీల్లోని పరిశ్రమ 4.0 ఆధారిత కోర్సులకు డిమాండు ఎక్కువగా ఉన్నట్లు ఉపాధి కల్పన శాఖ అధికారులు వెల్లడిస్తున్నారన్నారు. ఇందులో రెండు, మూడేళ్లు చేసేటువంటి కోర్సులు ఉన్నాయని ఇండస్ట్రియల్ రోబోటిక్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్(మెకానికల్), అడ్వాన్స్ సీఎన్‌సీ మెకానిక్ టెక్నీషియన్, ఆర్టీషియన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, మాన్యుఫ్యాక్చర్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించి యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం పేర్కొంటుందన్నారు. ఇలాంటి ప్రయత్నంలో భాగంగానే ఇప్పుడు మరింత విస్తృత స్థాయిలో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చేందుకు ఇప్పటికే 19 ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపించాయని అధికారులు వెల్లడించటం జరిగిందన్నారు. విద్యార్థి విద్యార్థులు మంచిగా చదువుకుని అర్థం చేసుకొని ఉన్నతమైన పదవుల్లో కొలువులు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ టి.ధర్మాచారి , లేబర్ ఆఫీసర్ ఇల్లందు ఎస్వీకే శాస్త్రి , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భద్రాచలం ఏసు పాదం , ఐటిసి పరిశ్రమ అధికారి చెంగల్ రావు , ప్రిన్సిపల్ దేవదాసు , విద్యుత్ శాఖ ఏడిఏ వేణు ,ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం గిరిజన సంక్షేమ డీడీ మణెమ్మకు ఉద్యోగోన్నతి

**-గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్‌గా నియామకం**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం భద్రాచలంలో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మణెమ్మకు జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది హైదరాబాదులోని గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయంలోని ప్లానింగ్ విభాగంలో జాయిన్ అయ్యారు. ఈ నెల 30న పదవీ విరమణ పొందుతున్న జెడి మణెమ్మను ఏటిడిఒ అశోక్ కుమార్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపిన అనంతరం జెడి మణెమ్మ మాట్లాడుతూ... 1991వ సంవత్సరంలో వార్డెన్‌గా ఉద్యోగంలో చేరి వివిధ జిల్లాలలో ఏటీడీవోగా పనిచేస్తూ నూతనంగా జిల్లాలు ఏర్పడిన సమయంలో కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్‌లో డిడి ట్రైబల్ వెల్ఫేర్‌గా విధులలో చేరడం జరిగిందని, 28 జూలై 2023 భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్‌గా రావడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు జాయింట్ డైరెక్టర్గా ఉద్యోగోన్నతి పొంది 22 సెప్టెంబర్‌న కమిషనర్ కార్యాలయం హైదరాబాదులో విధులలో చేరడం జరిగిందని అన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని, యువకులు రీల్, సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. కామేపల్లి మండలం. పొన్నెకల్ వద్ద బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పొన్నెకల్ కొత్తలింగాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, రఘునాథ పాలెం మండలం. రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకి పావటపల్లి నుండి వి.ఆర్ బంజర మధ్యలో ఉన్న బుగ్గవాగులో బ్రిడ్జి పై నుండి మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుంది, రాకపోకలు నిలిపి వేశారని, అదేవిధంగా కారేపల్లి మండలం కమలాపురం నుండి కొత్తలింగాల వెళ్లే రోడ్ పై నుండి బుగ్గవాగు మూడు అడుగుల అదేవిధంగా తొడితలగూడెం నుండి భీమలపాడు వెళ్లే మార్గంలోని వంతెన పై నుండి రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తుంది ఈ నేపథ్యంలో తాత్కాలికంగా వాహనాల రాకపోకలు నిలిపివేశారని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లచ్చిగూడెం, పెద్ద ఆర్లగూడెం గ్రామాల మధ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం (కోడివారిగూడెం) గ్రామానికి చెందిన కొమురం జగదీష్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై లచ్చిగూడెం గ్రామం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఢీ కొట్టింది. దీంతో జగదీష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికు తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉండగా ... ఆటోలో ప్రయాణిస్తున్న ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి

# సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:






ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ .. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడబిడ్డల ఆరాధనకు, ఆనందానికి చిహ్నమని, ఈ పండుగ ప్రకృతిని, పూల అందాన్ని స్మరింపజేస్తుందని, విద్యార్థులు ఇలాంటి పండుగలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందకరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని, పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతిని గౌరవించే మన సంప్రదాయానికి గుర్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, విభాగాధిపతులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్, స్పోర్ట్స్ ఇన్చార్జ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:





తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె.రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లి పంచాయతీకి 36 వేల విలువైన కంప్యూటర్ అందజేత

రఘునాథపాలెం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఘునాధపాలెం మండల పరిధి ల పాపటపల్లిలో కొనకంచి వెంకటప్పయ్య జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యులు పంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం లో 36 వేలు విలువ చేసే కంప్యూటర్ తో పాటు స్కానర్, ప్రింటర్, జిరాక్స్ ఉపకారణాలను కుటుంబ సభ్యులు బొడ్లపాటి సత్యనారాయణ, రమాదేవి , వంశీ లు కార్యదర్శి నాగరాజు కి అందచేశారు. ఈ కార్యక్రమం లో కొనకంచి రామచంద్రయ్య, చావా రామయ్య, నాగండ్ల భద్రయ్య, దుంపటి నగేష్, డా బాబు, చెన్నబో యి న సైదులు, కొనకంచి వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కంప్యూటర్ వితరణ పట్ల



కొనకంచి వెంకటప్పయ్య కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినంగించారు.

## అలుపెరగని యోధుడు లక్ష్మణ్ బాపూజీ

### - కలెక్టర్ అనుదీప్ ఘన నివాళి

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 27:





ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన 110వ జయంతి వేడుకల్లో శనివారం కలెక్టర్ పాల్గొని పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ-- "దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం-- మూడు గొప్ప ఉద్యమాలలోనూ బాపూజీ పాల్గొన్న అరుదైన చరిత్ర ఆయనది. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకం," అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన కలెక్టర్, బాపూజీ స్ఫూర్తితో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల్లో బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, పలు కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, శాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి పోటీలకు ఖమ్మం వేదిక

### - టేబుల్ టెన్నిస్ స్టేడియం మెరుగులు పరిశీలించిన కమిషనర్

### - స్టేట్ టోర్నమెంట్ విజయవంతం అయ్యేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్న ఆదేశాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 27:



ఖమ్మం నగరం క్రీడా రంగంలో మరో మెట్టుపై అడుగిడుతోంది. రాబోయే రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నేపథ్యంలో సర్దార్ పటేల్ స్టేడియం పరిధిలో నిర్మాణం పూర్తయిన కొత్త టేబుల్ టెన్నిస్ స్టేడియాన్ని ఈ రోజు మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పర్యటనలో కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్, క్రీడా శాఖ అధికారులతో చర్చిస్తూ ఇప్పటికే పూర్తయిన సదుపాయాలను పరిశీలించారు. ఆటగాళ్లకు అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్లుగా సౌకర్యాలు ఉండేలా లైటింగ్, డ్రెస్సింగ్ రూములు, త్రాగునీటి సదుపాయం, శానిటేషన్, కూర్చునే సీటింగ్ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. టోర్నమెంట్ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆటగాళ్లు, అధికారులు, అభిమానులు ఖమ్మం చేరుకుంటారు. నగర ప్రతిష్టకు భంగం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు ఉండాలి. అని కమిషనర్ ఆదేశించారు. ఇకపోతే, స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా శుభ్రత, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పోలీసు అధికారులు, ట్రాఫిక్ విభాగం, పౌరసరఫరాల శాఖతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతేకాక, ఆటగాళ్లకు అవసరమైన వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు, ఫస్ట్ ఎయిడ్ టీమ్ కూడా ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చేయాలని కమిషనర్ సూచించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందుతుంది. ఖమ్మం రాష్ట్ర స్థాయి పోటీలకు వేదిక కావడం ఒక గొప్ప అవకాశం. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడం నగరానికి గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు. నగరవాసులు కూడా ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించాలని, క్రీడాకారులను ఉత్సాహపరచాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. స్టేడియం సందర్శనలో మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, క్రీడా శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# యువతకు ఉజ్వల భవిష్యత్

**- యువత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**- మణుగూరులో ఏటీసీ ప్రారంభ కార్యక్రమంలో**

**ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 ః





ఏటీసీ కేంద్రాల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన 65 ఏటీసీలను రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటుచేసిన ఏటీసీ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా యువత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఏటీసీలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీల ద్వారా యువత మరింత ఆధునిక సాంకేతికతను నేర్చుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునన్నారు. గతంలోనూ పారిశ్రామిక విద్యను అందించడం కోసం కాంగ్రెస్‌ప్రభుత్వం ఐటీఐలను ఏర్పాటుచేసిందని ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో ఆధునిక సాంకేతికను అభివృద్ధి చేయడం కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటుచేసిందన్నారు. ఏటీసీ చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల రూ.2వేలు స్కాలర్‌షిప్ అందించాలనే ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయమన్నారు. పినపాక ఏజెన్సీలోని మారుమూల గ్రామాల నిరుపేద యువతకు దీనివలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకొని వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జి.రవి, డీటీ రామారావు, లేబర్‌ఆఫీసర్ రాజు, టీజీబీసీ ఏఈ శివకుమార్, ఏటీవోలు ఎం.శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఎ.నర్సయ్య, వేణుగోపాలనాయుడు, ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :**

శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండలంలోని మొండికుంట గ్రామంలో రాజీవ్ స్ట్రీట్ నందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపం వద్ద రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ఎ.మణిధర్ అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై అమ్మవారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలమైన అమ్మవారిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని విజయానికి ప్రతీకగా ఈ దసరా ఉత్సవాలు నిర్వహించుకుంటామని పేర్కొన్నారు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పురోహితులు మరిగంటి రాఘవాచార్యులు గ్రామంలోని భక్తులు గ్రామ పెద్దలు మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ బొల్లోజు అయోధ్య పేరు బద్నాం చేయాలని చూస్తే సహించం

**- సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 ః




అమరజీవి, కామ్రేడ్ బొల్లోజు అయోధ్యాచారి పేరును బద్నాం చేయాలని చూస్తే సహించేదిలేదని, ఎవరైనాసరే అయోధ్య పేరు, ఫోటోలను వాడుకోవద్దని, కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే ఆయన పేరును బద్నాం చేయాలని చూస్తున్నారని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో 40సంవత్సరాలు ఎన్నో పోరాటాలు కొనసాగించి అమరులైన బొల్లోజు అయోధ్యాచారి వంటి నాయకుని ఫోటోలు, పేరును స్వార్థానికి కొందరు వాడుకోవాలని చూస్తున్నారని, అలాచేస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని, అలాంటి ఆలోచన మానుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, యదరి రమేష్, సొంది కుటుంబరావు, రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, తోట రమేష్, వేర్పుల నరేష్, పాయం శ్రీను పాల్గొన్నారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**- మణుగూరు ఏరియాలో బతుకమ్మ, దసరా వేడుకల ఏర్పాట్లు**

**పరిశీలించిన ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 ః** ఈ నెల 29న మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల వేడుకలు, వచ్చేనెల 2న దసరా వేడుకల కోసం చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండవద్దని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రిస్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29న జరగనున్న బతుకమ్మ, ఫ్యామిలీడే సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు, వచ్చేనెల 2న దసరా వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు తరలివచ్చే సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, పరిసరప్రాంతల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, కె.శ్రీనివాస్, శివప్రసాద్, వి.రామేశ్వరరావు, శోభన్‌బాబు, ప్రవీణ్, రాంచరణ్, ఎ.సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాయంను కలిసిన ఎస్సై నగేష్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 ః



మణుగూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నగేష్ శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. ఇటీవల మణుగూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సై నగేష్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.




# గంజాయి అక్రమ రవాణా నిందితుల ఆస్తుల జప్తు

**- ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు చేయబడతాయని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో బుధవారం అయన మాట్లాడుతూ ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో 2024 జూన్ 29న నమోదైన క్రైమ్ నెంబర్ 78/2024 కేసులో ముద్దాయిలు,వారి బంధువులకు సంబంధించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద గల ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో,నాలుగు మోటార్ సైకిల్ ను,మూడు గృహలను గుర్తించి చెన్నై కాంపిటేటివ్ అథారిటీ వారికి పంపగా ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో,నాలుగు మోటార్ సైకిల్ లపై ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు 23 లక్షల రూపాయలన్నారు. కోర్టు ఉత్తర్వులతో ఇట్టి కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను,వారి బంధువుల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను,అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను సైతం జప్తు చేయడం జరిగిందని అయన వెల్లడించారు. ఆస్తులు జప్తు చేయబడిన ముద్దాయిలు జాటోత్ విజయ్,జాటోత్ భాస్కర్,జాటోత్ సురేష్ అలియాస్ కన్నా,నునావత్ గణేష్ మహబూబాబాద్ జిల్లా వాసులుగా గుర్తించి గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన విరిని జైలుకు పంపడానికి,వారి ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు,సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# మహనీయులు కొండాలక్ష్మణ్‌బాపూజీ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 ః** మహనీయులు ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ అని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం శ్రీశ్రీనగర్‌లో నిర్వహించిన ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రసాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి ప్రత్యేక తెలంగాణ కోసం మూడుదశల ఉద్యమాల్లో ప్రముఖపాత్ర పోషించారన్నారు. తొలుత కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, ఎన్.రాంబాబు, పద్మశాలీసంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, మహేశ్వరపు రమేష్, సెక్రెటరీ కోటా శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, మేరుగు రవీంద్రనాద్, కె.నర్సింహారావు, జీవీ, రాంబాబు, వెంకట్రావు, కోటేశ్వరరావు, జి.శ్రీనివాస్, ప్రసాద్, సతీష్, బసవయ్య, సత్యనారాయణ, కనకయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టేకులపల్లిలో కుంభవృష్టి..

**టేకులపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు కుండపోత వానతో అనేక గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. మండలంలోని వాగులు, వంకలు, చెరువులు, పొంగి ప్రవహించాయి. దీంతో రైతులు సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న, వరి పంటలకు తీవ నష్టం కలిగింది. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రేగళ్లపాడు, తూర్పుగూడెం మీదుగా స్టేషన్ తడకలపూడి, సుజాతనగర్ వెళ్లే మార్గం వాగు పొంగి ప్రవహించి



రైతులకు, ప్రయాణికులకు అంతరాయం కలిగింది. మండలంలో ఉన్న రాళ్లవాగు, పెద్దవాగు, ముర్రేడు, పొంగి గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాయి. శనివారం టేకులపల్లి సంత కావడంతో ఉదయం సంత వెలవెల పోయింది. టేకులపల్లిలోని బోడు రోడ్డు కూడలి, దల్ సింగ్ పెట్రోల్ బంక్, ముత్యాలంపాడు స్టేజి వద్ద, ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి చెరువులను తలపించింది. తీవ్ర వర్షాభావంతో రోడ్డు మీద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు ఏదో, గుంత ఏదో అర్థం కాక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి..

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పట్టణంలోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో పురుడు పోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి, ఎలుగెత్తి చాటిన నాయకుల్లో కొండ లక్ష్మణ్ బాపూజీ మొదటివాడు అన్నారు. స్వతంత్రం కోసం, నిజాం పాలన విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ గడ్డమీద పుట్టి దేశ చరిత్ర పుటలలోకి



ఎక్కిన మహనీయుడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, అబ్దుల్ నబీ, కృష్ణయ్య, పోషం, శ్రీను, జబ్బార్, సనా రాజేష్, వసంత్, లలిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రైతులతో పిఏసిఎస్ సిబ్బంది వాగ్వాదం...

**టేకులపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ బేతంపూడి సొసైటీ వద్ద నానో యూరియా తీసుకుంటేనే యూరియా ఇస్తామని పీఏసీఎస్ అధికారులు అనడంతో రైతులు, పీఏసీఎస్ అధికారుల మధ్య శనివారం వాగ్వాదం చోటు చేసుకుంది. రెండు కట్టలకు ఒక నానో యూరియా తీసుకోవాలని రైతులను ఒత్తిడి చేస్తున్నారని రైతులు ఆరోపించారు. రోజుల తరబడి తిరుగుతుంటే రోజుకు ఒక్క యూరియా కట్టనే ఇస్తున్నారని, వేసిన పంట చూసుకోవాలో లేక యూరియా కట్టల కోసం తిరగాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కట్టలు ఇవ్వాలని, మీ ఆధార్ కార్డు బ్లాక్ చేస్తానని, యూరియా కట్టలు ఇవ్వడమే బంద్ చేస్తామని పీఏసీఎస్ సిబ్బంది అన్నట్లు రైతులు ఆరోపించారు. పక్క మండలంలో భూములు ఉండి ఇక్కడ లోన్లు,నివాసం ఉండి ఆధార్ కార్డు





ఉన్న యూరియా కట్టల ఇవ్వడం లేదని, ఉదయం నుంచి క్యూలైన్లో నిలుచున్న వాళ్ళకు ఇవ్వకుండా ఫోన్ చేసినవారికి యూరియా కట్టలను పక్కదారి పట్టిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు . తప్పని సరిగా నానో యూరియా తీసుకోవాలని పీఏసీఎస్ సిబ్బంది అంటున్నారని,సొసైటీ చుట్టు తిరిగి తిరిగి ఇబ్బంది పడుతున్నాము పంటలు కూడా నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నైపుణ్యమే భవిష్యత్తు - ఉపాధి అవకాశాలకు మార్గం : జిల్లా కలెక్టర్

- ఏటిసి విద్యార్థులకు శుభవార్త
- నెలకు ..2,000 స్టైపెండ్
- ఖమ్మం ఐటిఐలో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభం
- డిగ్నిటీ ఆఫ్ లేబర్ గౌరవించాలి
- కలెక్టర్ సూచన

**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్27:**

మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన ఆధునాతన సాంకేతిక కేంద్రం (తిగిది) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాలలో పాల్గొని కలెక్టర్ ఈ మాటలు చెప్పారు.కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సీఎం శుభవార్తను అందించారని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏటిసి లో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు ..2,000 స్టైపెండ్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఏటిసి ద్వారా అందించే నైపుణ్య కోర్సులు ప్రపంచ స్థాయి పోటీకి తగిన విధంగా డిజైన్ చేయబడ్డాయని అన్నారు.ఏటిసి కోర్సులను బాగా నేర్చుకుంటే భవిష్యత్తులో నెలకు 2 నుండి 3 లక్షల రూపాయల వరకు సంపాదించే అవకాశం ఉంటుంది. మంచి నైపుణ్యం కలిగిన వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.తన అనుభవాన్ని పంచుకుంటూ కలెక్టర్ అన్నారు –"మనం ఇంటి దగ్గరే పని దొరకాలని ఆలోచిస్తే ఎదుగుదల జరగదు. ఎక్కడైనా అవకాశాలు వస్తే వాటిని వినియోగించుకోవాలి. నేను బిట్స్ పిలాని చదువుకోకపోతే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదు." ఉపాధి



అవకాశాలు నైపుణ్యంపైనే ఆధారపడి ఉంటాయి.జీతం గురించి కాకుండా మొదట మన పనితీరుపై దృష్టి పెట్టాలి. డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను గౌరవించాలి, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని భావించకూడదు.భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా కోర్సులను డిజైన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ఇతర అధికారులు, శిక్షకులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి సేవా సమితి ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**



సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో సింగరేణి సేవా సమితి సభ్యులకు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షురాలు వి.రమ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడారు. ఈ పండుగా బొడ్డెమ్మతో మొదలై ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ, ఇలా తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మ పండుగ దేని ప్రత్యేకత దానిదే నన్నారు. ఈ బతుకమ్మపాటలు చాలా వినసొంపుగా ఉంటాయని, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, న్యాయ నిర్ణేత లక్ష్మి అంజి రెడ్డి, సేవా సెక్రటరి సులక్షణ, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, సేవా సమితి సభ్యులు సాంబయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడాన్ని హర్షిస్తూ శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వ అమలు చేస్తున్నది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రుణమాఫీ, అర్హులైన పేదలందరికీ ఇందిర ఇల్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపారని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనసూర్య, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, జాఫర్, సుదర్శన్ కోరి తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

## శ్రీ రాజ శ్యామలా దేవి అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:





స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ దసరా శరన్నవరాత్రిఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. 6వ రోజు వాసవి దేవాలయంలో అమ్మవారుభక్తులకు శ్రీ రాజ శ్యామలా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈక్రమంలో అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలుఅభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారినిదర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా సామూహిక కుంకుమపూజలు చేశారు. సాయంత్రం పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఆలయానికియువతులు, మహిళలు పెద్ద ఎత్తున తీసుకువచ్చారు. బతుకమ్మల చుట్టూ బతుకమ్మలతోఆడపాడి సందడి చేశారు. అనంతరం వాటిని చెరువులో నిమజ్జనం చేశారు. పట్టణంలోని కోటమైసమ్మ ఆలయం ఆధ్వర్యంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గ భవానిఅమ్మవారు 6వ రోజు భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకుదర్శనమివ్వగా విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. అదే విధంగా పట్టణంలోనిరామాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారికి, జంగారెడ్డిగూడెం రోడ్‌లోనిదుర్గమ్మ ఆలయంలో, నందమూరి కాలనీలో, అటెండర్ కాలనీ, భద్రాచలం రోడ్‌లో,గౌడ బజార్‌లలో వివిధ రూపాలలో అమ్మవార్లు దర్శనమివ్వగా భక్తులుదర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలనిమాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాముపిలుపునిచ్చారు. మండలంలోని లింగాలపల్లి, జమేదార్ బంజార గ్రామాలలో జరిగినసభస్సులో ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24నసత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలోకుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ,పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించిఅధికారాన్ని కాపాడుకుంటున్నారని, దీనివలన నిజమైన ప్రజా సమస్యలనుపరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ మండల నాయకులు పందూరి వీరబాబు, కుంజా కాంతారవు, తామా రాముడు,కాక రమేష్, వాడే గిరి, సున్నం నారాయణ, కాక మహాలక్ష్మి ౹, సున్నం లక్ష్మి ౹వాడే జయ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలోని పాల్వంచ రోడ్‌లో శివ శక్తి యూత్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం ఆయన అమ్మవారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించి మహాఅన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా మెచ్చాను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరంనియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనుఇటీవలే హాస్పటల్ లో వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతితీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని



పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దారా యుగంధర్, రావుల శ్రీను, అబ్దుల్ జిన్నా,గాజుబోయిన ఏసు, పాకనాటి శ్రీను, తాళ్ళ వెంకటేశ్వరరావు, శేషాద్రి, రూపారాంబాబు, చక్రాల పోలరాజు తదితరులు పాల్గొన్నారు. లలిత దేవి అవతారంలో అమ్మవారుదసరా ఉత్సవాలలో భాగంగా దమ్మపేట గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసినమండపంలో అమ్మవారు భక్తులకు లలిత దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శనివారంఅమ్మవారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, సహస్రనామార్చనలు నిర్వహించారు.

## ఎస్సీ సబ్ క్రింద ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని గండుగులపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 39 మందికిఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యాయి. శనివారం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలోలబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అధికారలు, ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ కల సాకారం చేయడానికికట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపైసంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు యర్రా వసంతరావు, కసాని నాగ ప్రసాద్, కాసానిమంగేశ్వరరావు, మడివి నాగబాబు, మడకం రాజేష్, కామేశ్వరరావు, శాంతి కుమార్, సెక్రటరీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మండల స్థానిక సంస్థల రిజర్వేషన్లు

చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:

చండూరు మండల ఎంపిటిసి,సర్పంచ్ రిజర్వేషన్లను ఆర్డీవో శ్రీదేవి శనివారం ప్రకటించారు.

**ఎంపిటిసి రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి.**

కస్తాల-ఎస్సీ జనరల్, పుల్లెంల బిసి మహిళ,బోడంగిపర్తి బిసి జనరల్,కొండాపురం బిసి జనరల్,దోనిపాముల జనరల్,గుండ్రపల్లి జనరల్



మహిళ.మొత్తం 8ఎంపిటిసి స్థానాలకుగాను ఎస్సీ 2,బిసి 3,ఇతరులు 3.

సర్పంచ్ రిజర్వేషన్లు: బోడంగిపర్తి ఎస్సీ జనరల్,కస్తాల ఎస్సీ జనరల్,నెర్మట ఎస్సీ మహిళ,బంగారుగడ్డ బిసి మహిళ,చామలపల్లి బిసి జనరల్,చొప్పరివారిగూడెం బిసి జనరల్, దోనిపాముల బిసి మహిళ,కొండాపురం బిసి జనరల్,పుల్లెంల బిసి జనరల్,తాస్కానిగూడెం బిసి మహిళ,తిమ్మారెడ్డిగూడెం బిసి మహిళ,గుండ్రపల్లి జనరల్,గొల్లగూడెం జనరల్ మహిళ, ఇడికుడ జనరల్ మహిళ,జోగుగూడెం జనరల్,పడమటితాళ్లపల్లి జనరల్,ఉడతలపల్లి జనరల్,తుమ్మలపల్లి జనరల్.ఈ విదంగా 19 గ్రామపంచాయతీలకు ఎస్సీ 4,బిసి 8, జనరల్ 7 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించారు.




## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

అంకంపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్ర కార్యదర్శి పృథ్వి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్ ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. రమేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేసిన ఘనత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, మాజీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, కాకా వెంకటేశ్వరరావు, పెనుబల్లి వెంకటేష్, వాగ్గెల పొట్టి, కాక ప్రసాద్ ,కొండ్రు శ్రావణ్, వల్లెపు రాజు, నందిగామ గౌతమ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడిరగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:




2వ సాధారణ ఎన్నికలు 2025 జెడ్పీటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మండల కేంద్రం మల్లారం రైతువేదికలో ప్రీసైడిరగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ, ఎంఇఓల ఆధ్వర్యంలోశనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 306 మందికి శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనీగా పిఎస్ఎస్‌సివి ప్రసాద్, వి సత్యనారాయణ, పినర్సింహారావు, కె కృష్ణమోహన్, పాల్గొన్నారు.

## పేటలో అక్టోబర్ 1న మెగా రక్తదాన శిబిరం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

అక్టోబర్ 1 రక్తదాన దినత్సవం పురస్కరించుకొని అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేటలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లులయన్స్‌క్లబ్ అద్యక్షులు లక్కినేని నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగాశనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట లైన్స్ క్లబ్‌కి 40 సంవత్సరాల చరిత్ర ఉందని, క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు,డయాబెటిస్ ఉచిత కంటి ఆపరేషన్లు, గోశాలలు, బస్టాండ్లు కరోనా టైెం లోమరెన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగాఅక్టోబర్ 1న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, రక్తదానం మరొకరికిప్రాణాధారం కావాలనే యోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు లైన్స్‌క్లబ్ ముందుకువచ్చిందన్నారు. పట్టణంలోని శీమకుర్తి శ్రీరంగం రోడ్‌లోచిల్డ్రన్స్ పార్క్‌ను రూ.1.50 లక్షలతో ఆటవస్తువులను ఏర్పాటు చేయడంజరిగిందని ఈ పార్క్‌ను అదే రోజు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగాప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీబలమూరి సూర్యారావు, ట్రెజరర్ జూపల్లి రామారావు, కోటగిరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ప్రజా పాలన ప్రభుత్వం ముందంజ

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో ప్రజా పాలన ప్రభుత్వం ముందంజలో ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య అన్నారు.కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి ్మ , సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రా జ్యంలో అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నమన్నారు.పేద ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ప్రభు త్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు వివరించారు.గత పాలకులు ప్రజలకు మాయమాటలు చెప్పి భూతల స్వర్గం చూపించారని కనీసం ఇచ్చిన హామీలను



నెరవేర్చడంలో తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు ముచ్చర్ల గ్రామంలో మార్కెట్ గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ను ఆయన ప్రారంభించారు.తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబా బు యాదవ్,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,ఇల్లందు మార్కె ట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల



ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్ల మోతు లక్ష ్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,మండల పార్టీ నాయకులు దేవండ్ల రామకృష్ణ,బొడ్డు లక్ష్మీ ్మ నారాయ ణ, దొడ్డిగర్ల సుందరం,చల్లా మల్లయ్య, అజ్మీర రామదాసు నాయక్,మాజీ ఎంపీపీలు మాలోత్ సరి రామ్ నాయక్, జర్పుల లక్ష ్మణ్ నాయక్, నల్లమోతు వెంక ట నరసయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ గోపి నాయక్, బి.అనురాధ

## స్వామి నాథన్ కమీషన్ సిఫార్సు లకు అణుగుణంగా మద్దతు ధరలు నిర్ణయం చేయాలి

కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పంటల మద్దతు ధరలను నిర్ణయం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రం గుండా బిక్షమారెడ్డి భవన్ లో రాయల సత్యనారా యణ అధ్యక్షతన శనివారం జరిగిన తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల 4వ,మహాసభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పాల్గొ ని మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ రైతులకు ఆదాయం మిగలక అప్పులు బారమై ఆత్మహత్యలు జరుగుతున్నాయ ని దేశంలో మద్దతుల నిర్ణయ ప్రక్రియలో ఉన్న లోపం మూలంగానే వ్యవసాయ రంగంలో



రైతులు ఆర్థికంగా నష్టపోతున్నా రని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన అరకోర మద్దతు ధరలు కూడా రైతులకు లభించడం లేదని అన్నారు.రైతులకు అవసరమైన యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయటం లేదని సన్నా చిన్న కా రు కౌలు రైతులకు ఈ వ్యవసాయ సీజన్లో ఒక్క యూరియా కట్ట కూడా ప్రభుత్వం అందించలేదని దీని మూలంగా పత్తి, వరి దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు.రైతు సం ఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం లో వైఫల్యం చెందిందని,రైతు భరోసా కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు.ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ,జిల్లా నాయకులు ఇంజం నాగభూష ణం,అంబటి శ్రీనివాసరెడ్డి,సిఐటియు జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్, మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరా వు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా కామేపల్లి మండల తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులుగా రాయల సత్య నారాయణ,కార్యదర్శిగా సకినాల శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


## ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు

## ఖమ్మంమహబూబాబాద్ జిల్లాలకు రాకపోకలు బంద్



కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కామేపల్లి మండలం బండి పాడు స్టేజి సమీపంలోని పొన్నెకల్లు బుగ్గ వాగు ఉధృతంగా



ప్రవహిస్తోంది.దీంతో ఖమ్మం జిల్లా లోని కొత్తలింగాల,మహ బూబాబాద్ జిల్లా లోని డోర్నకల్ కలిపే ప్రధాన రహదారిపై రాకపోకలు శనివారం పూర్తిగా నిలిచిపోయాయి.దీంతో ప్రయా ణికులు మళ్లింపు మార్గంలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.కాగా ప్రమాదాలు జరగ కుండా వాగు వద్ద అధికారులు,పంచా యతీ సిబ్బంది తగు చర్యలు తీసుకుం టున్నారు.

## మతిపోగొడుతున్న దసరా ఆఫర్లు..

## రూ.200కే మేక, మందు, మిక్సీ, బీర్లు!

కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:




బతుకమ్మ ఉత్సవాలు,దసరా పండు సందర్భంగా వినూత్న తరహాలో నిర్వహి స్తున్న లక్కీ డ్రా వైరల్ గా మారడంతో అందరినీ ఆకట్టుకుంటుంది.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామా నికి చెందిన యువకులు రూ.200తో లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు.మేక మొదటి బహు మతిగా ఉండటంతో ఈ డ్రా వైరల్ గా మారింది.మిక్సీ, పట్టుచీర,ఫుల్ బాటిళ్ల వంటి ఆకర్షణీయ బహుమతులు గెలుచు కునే అవకాశం ఉంది.ప్రజల ఆసక్తిని చూ రగొన్న ఈ వినూత్న కార్యక్రమం ప్రత్యేకత ను సంతరించుకుంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండగను ఎంత సం బురంగా జరుపుకుంటారో ప్రత్యేకంగా చె ప్పాల్సిన పనిలేదు.బంతుకమ్మ ఆటపాట లతో ఎంతో వైభవంగా ఉంటుంది.తొమ్మి ది రోజుల పాటు ప్రతి వాడలో పండుగ వాతావరణం నెలకొని ఉంటుంది.ఇంత విశిష్టత కలిగిన దసరా సందర్భంగా మతి పోగొట్టే మస్తు మస్తు ఆఫర్లు పుట్టుకొస్తు న్నాయి.కేవలం రూ.200లకే మేక, మిక్సీ, పట్టుచీర, రెండు ఫుల్ బాటిళ్లు, కాటన్ బీర్లులో ఏదో ఒకటి పొందేలా లక్కీ డ్రాను రూపొందించారు.లక్కీ డ్రాలో మేకను మొదటి బహుమతిగా ఇవ్వడంతో ఈ లక్కీ డ్రా వైరల్ అవుతోంది. గోవింద్రాల బస్టాండ్ సెంటర్ లో అక్టోబర్ 1 న సాయంత్రం 7 గంటలకు ఈ లక్కీ డ్రా తీయనున్నట్లు నిర్వాహకులు ఆలోత్ శివ,హట్కర్ శ్రీను, గుగులోతు చింటూ శనివారం తెలిపారు.




## యువతను చైతన్య పరచడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

కారేపల్లి; సెప్టెంబర్ 27 ప్రభాతవార్త




నేటి యువతను అనవ సరాలవాట్లు, అరాచకత్వం నుంచి విజ్ఞానం వైపు మళ్లించి ఉడుకు రక్తాన్ని ఉప్పెనల మార్చి దేశాభివృ ద్ధికి యువతను చైతన్య పరచటం ఒక్కటే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఆదర్ల వినయ్ కుమార్ అన్నారు. భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ జయంతిని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ నేటి యువత చదువుకున్నప్పటికీ ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల మాదకద్రవ్యాలకు బానిసై అరాచక శక్తులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద విషయ సంస్క ృతితో సమాజానికి కుటుంబాలకు సేవ చేయవలసిన వీరు తమ శక్తిని ఉపయోగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సరైన విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రభుత్వాలు యువతీ యువకులను కాపాడి దేశ అభివృద్ధికి వారి శక్తి వినియోగించాలని డిమాండ్ చేశారు. అందుకు యువతను చైతన్యపరిచి పోరాటరంగంలోకి డివైఎఫ్ఐ దించుతుందని అందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిట్టగనుపుల సాంబ, దబ్బుడం పవన్, గజ్జల సంపత్, అదేర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కారేపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాలకు ఆదివారం శాసనసభ్యులు మాలోతం రామదాసు నాయక్ హాజరవుతారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ మండల పరిధిలోని భజ్య తండా గ్రామంలో ..80 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న భజ్య తండా నుండి గిద్దవారి గూడెం వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.అదేవిధంగా ఉదయం 10:00 గంటలకు భాగ్యనగర్ తండా గ్రామంలో 170 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న భాగ్యనగర్ తండా నుండి పొలంపల్లి వరకు బిటి రోడ్డు పనులు ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు కార్యక్రమాలకు హాజరుకావాలని కోరారు.

## గరిడేపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వరద నీరు



కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గరిడేపల్లి రైల్వే గేట్ వద్ద అండర్ బిడ్జిలో కి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది.విరామం లేకుండా కురిసిన భారీ వర్షంతో భారీగా వరద నీరు రావడంతో శనివా రం ఉదయం నుంచి ఆ మార్గం లో రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి.దీంతో మల్లింపు మార్గంలో ప్రయాణాలు కొనసా గుతున్నాయి.అండర్ బిడ్జిలోకి వరద చేరడంతో ఇటు గరిడేప ల్లి వాసులు అటు రైతులు,ప్ర యాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




## ఖరారైన ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్‌లు..

**- నిరుత్సాహంలో ఆశావాహులు**



పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుంది. అందులో భాగంగా ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. పెనుబల్లి ఎంపీపీ స్థానాన్ని యస్ టి జనరల్ కు కేటాయించారు, జడ్పీటీసీ స్థానాన్ని బిసి మహిళ కు కేటాయించారు. మండలం లో మొత్తం ఓట్లు 43 వేల 873 ఓట్లు ఉండగా మహిళలు 22 వేల 531ఓట్లు, పురుషులు 21 వేల 342 ఓట్లు ఉన్నాయి.మండలం లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బి ఆర్ యస్ లో రెండు ప్రధాన పదవులు ఎంపీపీ, జడ్పీటీసీ లు దక్కించుకునేదుకు ఆశావాహులు చాలా మంది ఎదురు చూసారు. ఇందులో ఎక్కువగా పురుషులు ఆ పదవుల కోసం అనేక ఎత్తుగడలు ఫైరవీలు ముఖ్య నాయకుల వద్ద హామీలు తీసుకున్నట్లు సమాచారం. కానీ ఆశావాహుల అసలు ఆడియాసలు అయ్యాయని ఆవేదన చేసుదుతున్నారు. ఎంపీపీ యస్ టి కి కేటాయించటం అందులో రెండు ఎంపీటీసీ లు మాత్రమే రిజర్వేషన్ కావటం తో స్థానికంగా కాకుండా వేరే స్థానాల్లో పోటీ అంటే ఇబ్బంది గానే ఉంటుందని నిరాశ వ్యక్తం చేసున్నారు. బలమైన నాయకులు, మండలంలో పేరున్న నాయకుల ఆర్థికం గా బలం ఉండి ప్రజల్లో పేరున్న నాయకులకోసం ప్రధాన పార్టీలు వెతుకులాట అపుడే ప్రారంభించారు. అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించవలసి ఉంది.

## ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చిన ఒక గేదె

**- పెనుబల్లి మండలంలో అరుదైన వింత**



పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: పెనుబల్లి మండలంలో అరుదైన వింత చోటు చేసుకుంది. ఒక గేదె ఒకే ఈతలో రెండు దూడలకు జన్మ నిచ్చింది. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామంలో సుంకర సత్యనారాయణ, వెంకట నరసమ్మ అనే రైతు ఐదు సంవత్సరాలుగా ఒక పాడి గేదెను సాదుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఒకే ఈతలో రెండు దూడలను ఈని గేదె, రెండు దూడలు ఆరోగ్యంగా ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది. ఒక గేదె ఒకే ఈతలో రెండు దూడలకు ఈనడం గతంలో ఎప్పుడు చూడలేదని, వినలేదని స్థానిక ప్రజలు అంటున్నారు.రెండు దూడలను ఈనడం వింతగా భావించి వాటిని చూసేందుకు స్థానిక గ్రామస్తులతో పాటు పక్క గ్రామాల నుండి క్యూ కడుతున్నారు. ఒకే ఈతలో రెండు దూడలు పుట్టడంతో గేదె యజమానులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## యూరియా అందక రైతుల అవస్థలు




కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని పోచవరం సొసైటీలో శనివారం రైతులకు యూరియా అందక అవస్థలు పడ్డారు. ఉదయం 6 గంటలకు సొసైటీ పరిధిలోని సొసైటీ పరిధిలోని తాళ్లూరు, వెంకటాపురం, పెద్ద కోరుకొండి ,వెన్నవల్లి, పోచవరం ,గ్రామాలకు చెందిన రైతులు వందలాది మంది వచ్చి ఒకేసారి గుమ్మి కూడటంతో గందరగోళం ఏర్పడింది. దీంతో వ్యవసాయ శాఖ అధికారిని భద్రత లేనందున సోమవారానికి పంపిణీ ప్రక్రియ వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. గందరగోళం దీంతో సద్దుమణిగింది. చాలీచాలని యూరియా వలన ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియాను పోలీస్ భద్రత మధ్య అందిస్తామని వ్యవసాయ శాఖ అధికారిని రూప తెలిపారు.

## డివిజన్ పరిధిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి



కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: కల్లూరు సబ్ డివిజన్ పరిధిలోని సర్పంచ్, ఎంపీటీసీ వార్డుల ప్రక్రియ శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పూర్తి చేసినట్లు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. డివిజన్ పరిధిలో 6 మండలాలలో 80 ఎంపీటీసీలుగాను రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు పెనుబల్లి 15, వేంసూరు 13, కల్లూరు 13, తల్లాడ 16, సత్తుపల్లి 13, ఏన్కూరు 10 మహిళా రిజర్వేషన్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సర్పంచులు ఏన్కూరు మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా ,జనరల్ 12 , మహిళలకు 13, పెనుబల్లి 25 గ్రామపంచాయతీలు గాను 8 షెడ్యూల్ మిగతావి నాన్ షెడ్యూల్, సత్తుపల్లి 21 గ్రామపంచాయతీలు ఉండగా 18 నాన్ షెడ్యూల్, 3 షెడ్యూల్ వారికి రిజర్వేషన్లు కేటాయించగా కల్లూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా షెడ్యూల్ నాన్ షెడ్యూల్ కు కేటాయించగా తల్లాడ 27 గ్రామపంచాయతీలు ఉండగా ఒకటి నాన్ షెడ్యూల్ మిగతా 26 షెడ్యూల్ కు మొత్తం ఆరు మండలాల పరిధిలోని 155 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు అదేవిధంగా కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో 23 గ్రామపంచాయతీలకు గాను 214 వార్డుల ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ విజయలక్ష్మి హెచ్ డి సి రాజేశ్వరరావు డిప్యూటీ కరుణశ్రీసిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తిచందర్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జెడ్పిటిసి కట్ల అజయ్ కుమార్ ఆరు మండలాల నాయకులు పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. పూర్తిస్థాయి సమాచారం కలెక్టర్ ఆమోదం తర్వాత మీడియాకు అందిస్తామని పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిజర్వేషన్ ప్రక్రియ ఉత్కంఠ భరితంగా కొనసాగింది అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో వార్డుల ప్రక్రియ రిజర్వేషన్ కూడా పలు పార్టీల ప్రతినిధుల మధ్య నిఘా నీడలో కొనసాగింది ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎస్ఐ హరిత ఏర్పాట్లు చేశారు

## రిజర్వేషన్‌ల ప్రక్రియ పట్ల అధికార విపక్షాల పెదవివిరుపు

**పెనుబల్లి, సెప్టెంబర్, 27ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు శుక్రవారం 42 బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని జీవో జారీ చేసిన అనంతరం అధికార యంత్రాంగం స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం పూర్తి చేశారు మీరు రిజర్వేషన్ల ప్రక్రియను చూసిన అధికార విపక్షాలు రిజర్వేషన్ల కేటాయింపులపై పెదవివిరుస్తున్నాయి ముఖ్యంగా అధికారి పార్టీ నాయకత్వం కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఎన్నో పదవులు దక్కించుకోవాలని రెండేళ్లుగా ఆశల పల్లకిలో విహరిస్తున్న ముఖ్య నాయకుల ఆశలన్నీ ఆదివారం ప్రకటించిన రిజర్వేషన్లతో ఆవిరైపోయాయి. రిజర్వేషన్ ప్రక్రియను చూసిన అధికార పార్టీ నాయకులు అనుకున్నదొకటి అయిందొకటి అని నిరాశతో రిజర్వేషన్ల ప్రక్రియ కేంద్రాల నుంచి వెనుతిరిగి పోయారు. గత ప్రభుత్వం రెండు దఫాలు ఒకే రిజర్వేషన్ ఉంటాయని పంచాయితీరాజ్ చట్టాన్ని రూపొందించడంతో ఎన్నో ఆశలతో శక్తికి మిచ్చి లక్షలాది రూపాయల అప్పు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేసిన అధికార, విపక్ష పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్ ల ఆశలు గల్లంతు అయ్యాయి.మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు సైతం రూపాయి కూడా ఎన్నికలకు వెళ్లడం పట్ల మాజీ సర్పంచ్ లు అధికార పార్టీ కి కర్రుకాల్చి వాతపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ నాయకత్వం ఎన్నికల ప్రక్రియ, ప్రభుత్వ విధానం పట్ల లోలోన అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఏదో ఒక ప్రజా ఆకర్షక పథకాన్ని ఇచ్చి ఎన్నికల వేళతారని దానితో ఏకపక్షంగా అధికార పార్టీ ఖాతాలో వేసుకోవాలని ఉవ్విళ్ళూరిన అధికార పార్టీ వారికి నిరాశే మిగిలింది. రాష్ట్ర ప్రభుత్వం 42 రిజర్వేషన్ లతో ఎన్నికలకు వెళ్ళితే ఎన్నిక జరగదు, కోర్టులు మొట్టికాయలు వేస్తాయి అని తెలిసి కూడా నాయకత్వాన్ని, ప్రజలని,అధికారులని అయోమయానికి గురి చేస్తుండడం పట్ల అందరూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## సాయిస్ఫూర్తిలో బతుకమ్మ సంబరాలు..

సత్తుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



తెలంగాణలో మహిళలు దసర నవరాత్రుల్లో భాగంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు మండల పరిధిలోని బీ గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మహిళ ఉద్యోగిన్లు, విద్యార్థిని, విద్యార్థులు శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊట్కూరు శేషారత్నకుమారి ఆధ్వర్యంలో వివిధరకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను చేర్చిసాంప్రదాయ వస్త్రధారణతో బతుకమ్మలకు నైవేద్యం సమర్పించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, తదితర పాటలతో మహిళా ఉద్యోగులు, విద్యార్థిని,విద్యార్థులతో, కలిసి ఆడి పాడి సందడి చేశారు. ప్రతి సంవత్సరం తెలంగాణలో జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు మహిళా ఉద్యోగులు కలిసి జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయంగా తెలంగాణ సంస్కృతి అద్దం పట్టేలా ఈ పండుగ ఉందని ప్రిన్సిపాల్ శేషారత్న కుమారి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా భావిస్తున్న బతుకమ్మ పండుగను ఒక విశిష్టత ఉందని దేశంలో ఒక్క తెలంగాణలో తప్ప ఎక్కడ ఈలాంటి పండగ లేదని కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్, దాసరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ అంటే తంగేడు పూలు బంతిపూలు చామంతి పూలు కల్వ పూలు తదితర పూలను సేకరించి బతుకమ్మల తయారుచేసి దేవుడు రూపంలో పూజిస్తూ మహిళలుఆడి పాడి సంబరాలు చేసుకుంటారని దాసరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మహిళా సాధికారత సంస్థ చైర్ పర్సన్ రాచమల్ల శ్రీదేవి, లీలావతి, జె రాజ కళ, ఎన్ సుధారాణి ఎం ప్రతిమ జీరాణి ఎం వెన్ వి సత్యవేణి టి నాగలక్ష్మి తదితరులు అన్ని విభాగాధిపతులు కళాశాల ఫ్యాకల్టీస్ మెంబెర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నా విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులు కసరత్తు

**- వార్డుల్లో మహిళ రిజర్వేషన్లు సమీక్ష...**

సత్తుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు జరగాల్సిన ఎన్నికలు ఏడాది దాటినప్పటికీ ప్రభుత్వం నిర్వహించకపోయేటప్పటికి ఈ అంశం హైకోర్టు వరికి వెళ్ళటంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్, లతో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలు ఉండగా వీటిలో 208 వార్డులు ఉండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళ రిజర్వేషన్లను డ్రా ద్వారా ఎంపిక చేశారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య మహిళ వార్డు రిజర్వేషన్ల డ్రా పద్ధతి విధానం వివరాల జాబితాను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు శనివారం ఖమ్మం కలెక్టరేట్ కు వెళ్లి స్వయంగా అందజేయడం జరిగింది.



# రూ.5 కోట్లతో ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ

## రాష్ట్ర పురాతత్వ శాఖ డైరెక్టర్ కే.అర్జున్ రావు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :రాష్ట్రం లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు నిధులు కేటాయించిందని, వీటిని అభివృద్ధి పరిచేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర పురాతత్వ శాఖ డైరెక్టర్ కే.అర్జున్ రావు వెల్లడించారు. ఈ నిధులతో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన ఫణిగిరి, నేలకొండపల్లి, రాజులబండ, దూళికట్ట, కోటిలింగం ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి పరుచనున్నట్లు ఆయన చెప్పారు. ఆసియా ఖండం లోనే అతి పెద్దదైన నేలకొండపల్లి బౌద్ధ స్థూపం ను శనివారం ఆయన సందర్శించారు. బౌద్ధ స్తూపం వద్ద జిల్లా టూరిజంశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు బౌద్ధస్తూపం చుట్టూ ఆయన కలియ తిరిగారు. బౌద్ధస్తూపం






పరిసరాలను ఆయన పరిశీలించారు. చిట్టడవిని తలపించే విధంగా ఉన్న బౌద్ధ స్తూపం పరిసరాలను శుభ్రపరచాలని ఆయన చెప్పారు. బౌద్ధస్తూపం పరిరక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే విషయమై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధిపరిచి భావితరాలకు వారసత్వ సంపదగా గుర్తుండి పోయే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో ప్రైవేటు భాగస్వామ్యంతో గైడ్లకు శిక్షణ ఇప్పించి హెరిటేజ్ కంట్రోల్లో నియమించనున్నట్లు ఆయన చెప్పారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం ఆర్కియాలజీ, టూరిజం శాఖల సమన్వయంతో ప్రాజెక్టు రిపోర్టు రూపొందించినట్లు ఆయన చెప్పారు. పర్యాటక ప్రాంతాలను పరిరక్షి ంచడం కోసం చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద మినీ మ్యూజియమును ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదలను సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురాతత్వ శాఖ డిడి లు నర్సింగ్ నాయక్ ,నాగరాజు, ఎడి బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ అల్లం రవికుమార్ , స్థానిక జిపిఓ జానిమియా తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో కోనాయిగూడెం గ్రామంకు మంజూరైన రూ.15 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్ల పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగంగా దూసుకుపోతుందని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అందరి అదృష్టమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, కొత్తపల్లి సుబ్బయ్య, నంబూరి రామారావు, కొనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, నాయకులు జంగం లక్షీ ్మనారాయణ, కన్నారెడ్డి, కొమ్మినేని పుష్పవతి, కొచ్చర్ల శ్రీనివాస్ , తురక పాపయ్య, ఆనం వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చన

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త)*



కనక దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి అభిలాషిం చారు. తిరుమలాయపాలెం మండ లంలోని జూపెడ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎర్పాటు చేసిన దుర్గామాత ఆరో రోజు లలిత త్రిపుర సుందరీ దేవిని శనివారం ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దుర్గా మాత విగ్రహం వద్ద నరేందర్ రెడ్డి, జ్యోతి దంపతులు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో రైతులు సిరిసంపదలు, పాడిపంటలతో ఆరోగ్యంగా జీవించాలని పూజలు నిర్వహించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకి రుణమాఫీ, రైతు భరోసా, వరి బోనస్, మహిళల ఉచిత బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకెళ్తుందని తెలిపారు. అనంతరం స్థానిక మహిళలు అమ్మవారి నామాలు జపిస్తూ సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పారెడ్డి స్వాతి, కోట చంద్రకళ, ఇందుర్తి, వెంకటమ్మ, స్వాతి, ముమ్మడి అనసూర్యమ్మ, జల్ల నాగమ్మ, బుద్దా వెంకటలక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పింజర మడుగు చేపల చెరువులో విష ప్రయోగం

*కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

పింజర మడుగు గ్రామంలోని చిన్న చెరువులో దుండగులు విష ప్రయోగం చేశారు. దీంతో చెరువులో ఉన్న చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఈ చెరువు లో చేపలను పోషిస్తూ సుమారు 46 కుటుంబాలు ఆధారపడుతున్నాయని చేప ల సొసైటీ సభ్యులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు ఏకధాటిగా కురు స్తుండటంతో రాత్రి వేళల్లో చెరువు వద్ద కాపలా ఉండటం కష్టతరంగా మారిందన్నారు. దీంతో కావాలని కొంతమంది దుం డగులు చెరువులో విషం కలిపారని ఆరో పించారు. లక్షలాది రూపాయల వ్యయం వెచ్చించి చేప పిల్లలను కొనుగోలు చేసి పోషిస్తున్నామని.. విషం కలపడం వల్లన భారీగా నష్టపోవలసిన పరిస్థితి నెలకొంద ని సొసైటీ సభ్యులు వాపోయారు. విష ప్ర యోగం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు పోలీసులను కోరుతున్నారు.



# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



:దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో కనకదుర్గమాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు ధనలక్షి ్మ అవతారంలో దర్శనమిచ్చారు. ప్రతి మండపంలో దుర్గదేవి కి నగదుతో అలంకరించారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవునిపల్లి సిపీఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి భద్రాజి వేంకటేశ్వరరావు దంపతులు పూజలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గోళ్ల శ్రీనువాసరావు, కనకబండి సీతరాములు, కడారువేంకటేశ్వరరావు, పాలంపల్లి వేంకటాదిచ్చయ్య, కనకబండి రమేష్ , కృష్ణంరాజు, అలేటి మహేష్ ,గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వార్డుల రిజర్వేషన్ ఖరారు



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్ ను నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య విడుదల చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో 32 గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల రిజర్వేషన్ ను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. మొత్తం 300 వార్డులలో ఎస్సీలకు64, ఎస్టీలకు 36, బీసీలకు 98, జనరల్ 102 వార్డులను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ, అఖిల పక్షం నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల సిపిఎం కార్యదర్శి కె.వీ. రామిరెడ్డి , మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు ప్రజల వెలుగు రేఖ కొండా లక్ష్మణ్ బాపూజీ



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

బడుగు ప్రజల వెలుగు రేఖ కొండా లక్ష ్మణ్ బాపూజీ అని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందుబిజేపి పార్టీ ఆధ్వర్యంలోఆచార్య కొండా లక్ష ్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష ్మణ్ బాపూజీ చిత్రపటం కు మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కొండా లక్ష ్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. అనంతరం నేలకొండపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలిగేటి నర్సింహారావును ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బిజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, రాపల్లి కొండలు, ఎలిగేటి వెంకటేష్, గడ్డం వెంకటేశ్వర్లు, కాళంగి వెంకటేశ్వర్లు, గుండెపోంగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..

**కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:**









దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు మరియు టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు. అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన "జల్ సంచయ్ జన భాగీదార్షీ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**

**- అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి**

**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:**




ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 24 7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# వామ్మో ఓజీ బాధుడు




**-థియేటర్ నిర్వహకుల నిర్లక్ష్యం .. ప్రేక్షకుల ప్రాణసంకటం**

**-మొన్న కింద పడి ఇరువురిని గాయపరిచిన సౌండ్‌బాక్స్**

**-నిన్న కురిసిన పైటాప్**

**-వసూళ్ళు ఫుల్ ... సౌకర్యాలు నిల్**

**-ఆగ్రహావేశాలకు గురవుతున్న ప్రేక్షకులు**

**-పట్టింపులేనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**






భద్రాచలం పట్టణంలోని సినిమా థియేటర్ యాజమాన్యాల వింత పోకడ తారా స్థాయికు చేరుతుంది. ప్రేక్షకుడు థియేటర్‌లోకి వస్తే చాలు జేబులు గుళ్ళ చేస్తారు ... కానీ అందులో కొంత భాగమైన తృప్తి పరచలేకపోతున్నారని పలువురు ప్రేక్షకులు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే ... ఇటీవల పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం స్థానిక ఉదయ్‌భాస్కర్ ఏషియన్ థియేటర్‌లో వేశారు. ఈ థియేటర్‌లో వేసినట్లు సమాచారం అందడమే ఆలస్యం పవన్‌కళ్యాణ్ అభిమానులు టిక్కెట్లు కొనేందుకు బారులు తీరారు. ఇదే అదునుగా చేసుకున్న థియేటర్ నిర్వాహకులు, సిబ్బంది ఆన్‌లైన్ బుకింగ్ పేరుతో టిక్కెట్లను వారికి సంబంధించిన వారి ఆధారాలతో బుక్ చేసుకుని అదే టిక్కెట్లను బ్లాక్‌లో అధిక ధరలకు అభిమానులకు అమ్ముతున్నారని రిలీజ్‌కు ముందు రోజే పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా థియేటర్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగి ఇక్కడ టిక్కెట్లు ఇవ్వడం లేదంటూ ఫ్లెక్సీలను సైతం ప్రదర్శించారు. పరస్పర వాగ్వివాదం జరగడంతో సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేశారు. ఇక్కడితో ఈ అంశం సద్దుమణిగింది.

సినిమా వేసిన రోజు అధిక సౌండ్‌కు గాను ఒక సౌండ్ బాక్స్ ఉన్నట్టుండి కింద పడింది. దీంతో దాని కింద ఉన్న ఇద్దరు ప్రేక్షకుల తలపై గట్టిగా పడడంతో తీవ్రమైన గాయమై రక్తస్రావం జరిగింది. ఈ ఘటనకు థియేటర్ సిబ్బంది ఏ మేరకు బాధ్యత వహించారో వారికే తెలియాలి. సినిమాకు ఉన్న సౌండ్ సిస్టమ్‌కు, హాల్‌కు ఉన్న సౌండ్ కెపాసిటీ సరితూగుతుందా లేదా అని ఒకటికి పది సార్లు చూసుకోకుండా ఇష్టానుసారం వ్యవహరించారని అక్కడున్న పలువురు ప్రేక్షకులు మండిపడ్డారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి కురిసిన ఎడతెరిపి వర్షానికి సినిమా థియేటర్‌లోని పైటాప్‌కు ఉన్న సీలింగ్ ఊడి వర్షపు నీరు కురిసి ప్రేక్షకులపై పడింది. ముఖ్యంగా ఎఫ్, జి లైన్‌లో ఉన్న ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక మరుగుదొడ్ల విషయానికి వస్తే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రేక్షక స్థాయికు తగ్గట్టుగా నిర్మించకపోవడం, సరిగ్గా కడగకపోవడం వలన తీవ్ర దుర్వాసనకు గురవుతుంటారు.



**-వసూళ్ళు ఫుల్ ... సౌకర్యాలు నిల్**

థియేటర్‌లోకి ప్రేక్షకుడు ప్రవేశించడమే ఆలస్యం ద్విచక్రవాహనంపై వస్తే పార్కింగ్ పేరుతో రూ. 20లు, నేల టిక్కెట్ సైతం సుమారు రూ. 110లు, ఇంటర్‌బెల్ సమయంలో సరదాగా తిందామని వెళితే .. బయట దొరికే రూ. 5, రూ. 10ల చిప్స్ పాకెట్ రూ. 30కు అమ్ముతున్నారు. ఒకవేళ కుటుంబంతో వచ్చిన ప్రేక్షకుడు ఆ ధరలు భరించలేక బయట కొందామని అనుకున్నా ... గేటుకు తాళం వేసి బయట కొనకూడదు... మా దగ్గరే కొనాలంటూ హుకుం జారీ చేస్తారు. ఈ విధంగా వచ్చిన ప్రేక్షకుడిని నిలువునా దోచుకుంటున్నా కానీ సౌకర్యాలు మాత్రం సరిగ్గా కల్పించడం లేదని పలువురు వాపోతున్నారు. వీటిపై సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సినీ ప్రేమికులకు వినోదం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**-తనిఖీలు గాలికి వదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం**

రాను రాను సినిమా థియేటర్ల నిర్వాహకుల ఆగడాలకు అంతులేకుండా పోతున్నా సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు కానీ అటువైపుగా కన్నెత్తి చూడడం లేదని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. పిల్లలతో కలిసి సినిమాకు వస్తే విశ్రాంతి సమయంలో వారికి ఖచ్చితంగా తినుబండారాలు కొనాల్సి ఉంటుందని, కాని వారికి నచ్చిన తినుబండారాలు బయట రేటు కంటే రెండింతలు అధికంగా వసూలు చేస్తున్నారని, ఇష్టమైతే కొనుక్కో లేకుంటే మానుకో అని తెగేసి చెప్పుతుండడంతో చేసేదేమీ లేక చిన్నారులకు సర్ది చెప్పలేక అధిక రేట్లు పెట్టి తినుబండారాలను కొంటున్నామని, మరలా సినిమా థియేటర్లపై కన్నెత్తి చూడడం లేదని సామాన్య ప్రేక్షకులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి, సినిమా థియేటర్ల నిర్వాహకులు అధిక ధనార్జన ధ్యేయంగా ప్రేక్షకులను నిలువునా దోచుకోకుండా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని, సక్రమంగా సౌకర్యాలు కల్పించి ప్రేక్షకుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి

-119 మంది లబ్ధిదారులకు 36 లక్షలు
-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : వివిధ రకాల వ్యాధులు బారిన పడి కార్పొరేట్ వైద్యశాలలో వేలాది రూపాయలు ఖర్చు చేసి చికిత్సలు చేయించు కొన్న నిరుపేదలైన కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సత్తుపల్లి, ఏం సూరూ, పెనుబల్లిమండలాలకు చెందిన 119 మంది లబ్ధిదారులకు రూ 36 లక్షల 32వేల 500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే దంపతులు చే అంద చేయడం జరిగింది. సత్తుపల్లి పట్టణం చెందిన 19 మంది లబ్ధిదారులకు 5 లక్షల 16 వేల 500 రూపాయలు, మండలంలోని 28 మంది లబ్ధిదారులకు 9 లక్షల,28 వేల 500



రూపాయలు, ఏం సూర్ మండలంలోని 23 మంది లబ్దిదారులకు 6 లక్షల 61 వేల 500 రూపాయలు, పెనుబల్లి మండలంలోని 49 మంది లబ్దిదారులకు 15 లక్షల 26 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు అనుకోకుండా సంభవించిన వ్యాధులు వల్ల పెద్దపెద్ద హాస్పిటల్ లో వేలాది రూపాయలు ఖర్చు చేసి వైద్యంచేయించుకుంటున్నారని అలాంటి పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కొంత ఆసరాగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ప్రజలకు అందించాల్సిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఈలాంటి ఈ ప్రభుత్వానికి మీరందరూ తోడునీడగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండదండగా మీరంతా ఉండి ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎండి కమల్ పాషా,పింగళి శామ్యూల్, పెనుబల్లి, ఏంసూరు, మండల పార్టీ అధ్యక్షులు పి వెంకటేశ్వరావు చంద్రశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు లబ్దిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఆర్టీసీబస్సు ఎక్కండి.. బహుమతులు పొందండి

- మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శాంసుందర్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 : ఆర్టీసీబస్సు ఎక్కండి.. రూ.50వేల విలువైన బహుమతులు పొందండి అని మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు టీజీఆర్టీసీ డీలక్స్, సూపర్‌లగ్జరీ, లహరి, ఏసీ రాజదాని బస్సుల్లో ప్రయాణించేవారు టికెట్టు వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి లక్కీడ్రాబాక్సులో వేసినట్లయితే డ్రాతీసి విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతి రూ.10వేలు అందించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, ఈ దసరా పండుగ సందర్భంలో ఈ సదవకాశాన్ని మణుగూరు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



24 ఏరియాలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా న ఐదవ రోజు శనివారం శ్రీ దుర్గాదేవి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శన్న ఇవ్వగా భక్తులు అమ్మవారి దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం భారీ ఎత్తు కుంకుమ పూజ నిర్వహించారు. ఇది ఇలా ఉండగా సాయింత్ర అయ్యగారు ఉదయ్ భాస్కర్ భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు.ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజ కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులుతెలిపారు.

# సమస్యల వలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వాసులు

-సమస్యలు పరిష్కరించకపోతే ఐటీడీఏను ముట్టడిస్తాం -సిపిఎం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : వరద ముంపు పేరుతో కలకత్తా ప్రక్కన ఉన్న అయ్యప్ప కాలనీ కొత్త కాలనీ వాసులను ఖాళీ చేయించి మనుబోతుల చెరువు దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాలలో ఇండ్లు కేటాయించిన ప్రజలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఇల్లు అన్నారు. శనివారం మాస్ లైన్ కార్యక్రమాలు భాగంగా డబుల్ బెడ్ రూమ్





ఇండ్ల సమస్యలపై సర్వే నిర్వహించిన సిపిఎం బృందం ముందు ప్రజలు తమ గోడును విన్నవించుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అన్నింటికి కలిపి డ్రైనేజీని కూడా సెప్టిక్ ట్యాంకులో కలపడంతో సెప్టిక్ ట్యాంక్ నిండి పొర్లుతోందని దుర్వాసన వస్తోందని, దోమలతోటి చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, విష జ్వరాలు, రోగాల బారిన పడుతున్నామని వారు తెలిపారని అన్నారు. ప్రధానంగా మనుబోతుల చెరువు ని బ్లాక్ కు రోడ్లు వేయలేదని, వీధిలైట్లు వేయలేదని అన్నారు. కరెంటు మీటర్ల బిల్లు వేల రూపాయల్లో వస్తోందని, ఫ్రీ కరెంటు ఇవ్వడం లేదని, పేదలమైన మేము ఇంత పెద్ద ఎత్తున బిల్లులు చెల్లించడం ఎలా సాధ్యమవుతుంది అని సిపిఎం బృందం ముందు వాపోయారు. సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఈవో కు దరఖాస్తు ఇవ్వగా అది ఐటిడిఏ పరిధిలో నిర్మాణం జరిగిందని ఏదైనా ఐటిడిఏ అధికారులే పరిష్కారం చేయాలని చెప్పారని అన్నారు. ఐటీడీఏ పీవోకు దరఖాస్తు చేసుకున్నామని వచ్చి పరిశీలన చేస్తామని చెప్పిన పిఒ నేటికీ అటువైపు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, స్థానికులు భద్రమ్మ,కుమారి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగర్ కాలనీ లో ఏడో రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలు

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:



ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఏడో రోజు వేప కాయల బతుకమ్మలను అత్యంత వైభవంగా నిర్వహించారు . మహిళలు సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి నూనెలో కాల్చి గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను రకరకాల పువ్వులతో ఏడు వరుసల్లో పేర్చుకొని వచ్చి మహిళలందరూ ఒకే రకమైన చీరలు ధరించి ఆటపాటలతో కోలాటాల నృత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకున్నాయి . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు .

# జిల్లా వాసి కి ఫిలాసఫీ పట్టా

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 27, ప్రభాత వార్త: డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల పిహెచ్‌డి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ), వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) నుండి ప్రొఫెసర్ అమర ప్రకాశ రావు మార్గదర్శకత్వంలో స్మార్ట్ యాంటెన్నా బీమ్‌ఫార్మింగ్ , ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ రంగంలో పూర్తి చేసినందుకుగాను నాగేశ్వరరావు పి హెచ్ డి పిల్లాసఫీ పట్టా పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సాంకేతిక సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్‌లో "ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మల్టీప్రక్షర్ద్ యాంటెన్నా అర్రేస్ ఫర్ ఆప్టిమైజ్డ్ బీమ్‌ఫార్మింగ్ ఇన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్" లో ఆయన పరిశోధన చేశారు.

విద్యాపరమైన విజయాలకు మించి, డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల ఈ రంగానికి 13 సంవత్సరాలకు పైగా గొప్ప బోధనా అనుభవాన్ని తెచ్చిపెట్టారు. ఈ విస్తృత పదవీకాలంలో డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల యువ ఇంజనీరింగ్ మనస్సులను పెంపొందించడంలో చురుకుగా పాల్గొనడం, వివిధ సంస్థలలో పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశోధన మార్గదర్శకత్వం సంస్థాగత వృద్ధికి గణనీయంగా దోహద పడినందుకు కృషి చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 27:



ఖమ్మం మున్సిపల్ కా ర్పొరేషన్ కార్యా లయంలో తెలంగాణా ఉద్యమకారుడు, జాతీయ నేత, ప్రజల నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, గౌరవ కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాపూజీ గారి ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బాపూజీ కృషి, దేశ రాజకీయాల్లో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, నిరాడంబర జీవనశైలి, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆయన గాంధేయ స్ఫూర్తిని అనుసరించి జీవించారు. యువత ఆయన జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ, బాపూజీ గారి జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన కలల తెలంగాణను నిర్మించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. నగర పాలక సంస్థలోని సిబ్బంది కూడా బాపూజీ సేవలను స్మరించుకుని, సామాజిక న్యాయం కోసం పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు స్థానిక ప్రజలు కూడా పాల్గొని బాపూజీకి నివాళులర్పించారు.

# ఎన్నికల నిర్వహణపై ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు లో గల జీవిఆర్ ఫంక్షన్ హాలులో శనివారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల ప్రొసీడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు,ఎంపీఓ వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగించారు. అధికారులు ఎన్నికల విధివిధానాలను పాటిస్తూ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. పోలింగ్ కేంద్రం లో అనుసరించాల్సిన నిబంధనలు,ఓటర్ల గుర్తింపు,ఓటింగ్ సరళి,ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ తదితర అంశాలపై నిపుణులు వివరణాత్మకంగా వివరించారు.ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ప్రతీ అధికారి జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతీ ఓటు విలువైనదని గుర్తుచేస్తూ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో పినపాక ఎంఈఓ నాగయ్య, కరకగూడెం ఎంఈఓ మంజుల,మండల అధికారులతో పాటు ప్రొసీడింగ్ అధికారులు, శిక్షణకు హాజరైన పలు శాఖల పాల్గొన్నారు.

